
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1 వరంగల్ హనుమకొండ | జయశంకర్ భూపాలపల్లి జనగామ, హబూబాబాద్ ములుగు

మంగళవారం 03.01.2023







నెలానెలా వచ్చే 'ఆసరా'లో రూ.16 స్వాహా..!

- ఎనిమిదేండ్లలో రూ.లక్షల్లో అవినీతి !

నవతెలంగాణ-కన్నాయిగూడెం

కన్నాయిగూడెం మండలంలోని ఆసరా పెన్షన్లలో అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఆసరా పెన్షన్ లో రూ.2016, రూ.3016 ఇవ్వాల్సి ఉండగా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు మాత్రం రూ.16 ఇవ్వడం లేదని పలు గ్రామాల్లోని పెన్షన్ దారులు ఆరోపిస్తున్నారు. ఇది చిన్న మొత్తం అయినా.. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలను పరిగణలోకి తీసుకుంటే ఈ అవినీతి లక్షల్లో జరుగుతున్నట్టు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు కన్నాయిగూడెం మండల వ్యాప్తంగా 11 గ్రామపంచాయతీలలో మొత్తం పెన్షన్ దారులు 1478మంది ఉన్నారు. ప్రతి పెన్షన్ దారుడి నుండి పెన్షన్లు పంచేవారు రూ.16 కాజేస్తే నెలకు రూ.23,648 అవుతుంది. ఒక సంవత్సరానికి రూ.2,83,776 లెక్కన ఎనిమిది సంవత్సరాల కాలంలో రూ.22,70,208 అవినీతికి పాల్పడినట్టు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి 2014లో వచ్చినప్పటినుండి రూ.2016, రూ.3016 ఆసరా పెన్షన్ రెట్టింపు చేసి ఇస్తోంది. 2014 నుండి 2023 వరకు 8 సంవత్సరాల వరకు రూ.22,70,208 లక్షల అవినీతి జరిగినట్టు ఆరోపణలొస్తున్నాయి. ఇంత అవినీతి జరుగుతుంటే మండల పరిషత్ అధికారులు గానీ గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు గాని, ఎంపీపీ, సర్పంచ లు గాని ఈ అవినీతికి అడ్డుకట్ట వేయలేకపోవడం గమనార్హం. దీంతో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు చిల్లర లేదనే సాకుతో ఆసరా పెన్షన్ దారులకు రూ.16 ఇవ్వట్లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా, మండల స్థాయి అధికారులు స్పందించి అ అవినీతికి అడ్డుకట్ట వేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అధికారులకు ఫిర్యాదు చేయాలి

మండలంలో ఆసరా పెన్షన్ దారులకు తప్పకుండా రూ.2016, రూ.3016 బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ఇవ్వాల్సిందే. రూ.16 ఇవ్వకుంటే ఆసరా పెన్షన్ దారులు అడిగి తీసుకోవాలి. లేదంటే పింఛనుదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి.

: ఎంపీడీవో పని చంద్ర





కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

- మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్,
- భద్రాచలం ఏమ్మెల్యే పొదెం వీరయ్య

నవతెలంగాణ - వెంకటాపురం

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఏజెన్సీ అభివృద్ధి సాధ్యమైందని మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. పొదెం వీరయ్య జన్మదినం సందర్భంగా సోమవారం కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ మైదానంలో పీఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పొదెం వీరయ్య హాజరై మాట్లాడారు. భద్రాచలం ఏజన్సీలో కాంగ్రెస్ హయాంలోనే పలు అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. వాజేడు మండలం వద్ద గోదావరి నదిపై వంతెన నిర్మించామన్నారు. వెంకటాపురం మండలంలో పాలెం ప్రాజెక్టుకు నిధులు మంజూరు అయినట్లు గుర్తు చేశారు. జాతీయ రహదారి పనులకు వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 8 ఏండ్ల తెలంగాణ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. పోరాటాలు, బలిదానలతో తెచ్చుకున్న తెలంగాణతో పేద ప్రజలకు ఒరిగిం దేమీ లేదన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ప్రయోజనం జరిగిందని విమర్శించారు. మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే వీరయ్య జన్మదినం సందర్భంగా మండల శివారుల్లోని శివాలయం నుంచి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ మైదానం వరకు బారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో పొదెం వీరయ్యను గజమాలతో సత్కరించారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, బుడగం శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీలు కొండపర్తి సీతాదేవి, గారపాటి రవి, మన్యం సునీల్, చిడెం సాంబశివరావు, వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగుడెం మండలాల ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.



అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ములుగు పరకాల ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా మళ్ళింపు చేసిందన్నారు. రాష్ట్రానికి విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగచాటుగా దారి మళ్లించిందని, వాటిని వెంటనే పంచాయతీలకు జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి పంచాయతీలను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో 12, 751 గ్రామ పంచాయతీల సర్పంచుల హక్కులను కాలరాస్తుందని, సర్పంచుల నిధులు, విధుల విషయంలో నిర్లక్ష్యం, నిధులను పక్కదారి పట్టించడంతో సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందన్నారు, కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చిన 35 వేల కోట్ల రూపాయల నిధులను దొంగ చాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేసిందన్నారు. పంచాయతీలకు ప్రతి నెల స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి మౌలిక సదుపాయాల కల్పనకు, జీత భత్యాలకు, అత్యవసరాలకు విడుదల చేయాల్సిన రూ.250 కోట్లను ఐదు నెలలుగా విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచా యతీలకు చెల్లించాల్సిన బకాయిల కోసం నాలుగు నెలల ముందు చెక్కులు జమ చేయగా వాటిని రద్దు చేసి, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి జమ చేయడం కోసం మళ్ళీ చెక్కులను వేయమనడం అన్యాయం అన్నారు. అధికారుల ఒత్తిడితో గ్రామాల్లో అభివృద్ధి పనులను అప్పులు చేసి పూర్తి చేశారని, ఇపుడు వాటికి మిత్తీలు కూడా కట్టలేని స్థితిలో సర్పంచులు ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను విడుదల చేయాలన్నారు. మళ్లించిన కేంద్ర ప్రభుత్వం నిధులను కూడా ఖాతాల్లో జమ చేయాలన్నారు. లేదంటే సర్పంచులు పోరాటం చేస్తారని హెచ్చరించారు. శాంతియుతంగా పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్. సర్పంచులు మాధవ్ మమత సుధాకర్. ఓద్దుల విజయ అశోక్ రెడ్డి. ఆలూరి కుమారస్వామి, గండ్ర ఆగంరావు, వైస్ ఎంపీపీ అశోక్, నాయకులు మామిండ్ల మల్లికార్జున్, జోడు ప్రదీప్, పోశాల మహేష్, ముత్యాల రాజయ్య, గుర్రం సదానందం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యుల పాలిట ఆశా కిరణం తస్లీమా...

నవతెలంగాణ - ములుగు

మానవత్వమే అభిమతంగా, అభాగ్యుల పాలిట ఆశా కిరణంలా ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా నిలుస్తున్నారని తస్లీమా అక్క అభిమాన సైన్యం సభ్యులు అన్నారు. సోమవారం తస్లీమా మహ్మద్ పుట్టిన రోజు సందర్భంగా ఆమె అభిమానులు కేక్ కట్ చేశారు. ములుగు గట్టమ్మ వద్ద ములుగు బస్టాండ్ ప్రాంతంలో వృద్ధులకు ఆహారం (అన్నం ప్యాకెట్లు) అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎక్కడ ఆకలి కేకలు వినిపించినా అక్కడ ప్రత్యక్షమై అనాధ, అభాగ్యులకు అమ్మలా నిలుస్తూ నేటి తరం యువతకు తస్లీమా ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు..



పేదలకు అండగా నవతెలంగాణ దినపత్రిక

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు
- నవతెలంగాణ -2023 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-భూపాలపల్లి

పేద ప్రజలకు అండగా నవతెలంగాణ దిన పత్రిక నిలుస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో నవతెలంగాణ-2023 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై ప్రజల సమస్యలు వెలికితీసే దినపత్రిక అని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ ముందుంటుందని అన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల,పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నవ తెలంగాణ పత్రిక నిరంతరం కృషి చేయాలని, ప్రజల మన్ననలు పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరిష్కారంలో తనవంతు పాత్ర పోషిస్తున్న నవతెలంగాణ పత్రికను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా విలేకరులకు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్‌కుమార్, పశుమిత్ర సంఘం నాయకులు రాజేశ్వరి, ఎండి నసీమా, అలిపురం కల్పన, చిలుకల సునీత, పోతన వేణి రమాదేవి, వంగ స్వర్ణలత, వంగ మమత, ఆకుతోట కష్ణవేణి, వంగ వనిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన కలం కదిపేదే 'నవతెలంగాణ'

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ప్రజల పక్షాన కలం కదిపేదే నవ తెలంగాణ దినపత్రిక అని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ అన్నారు. సోమవారం మండలంలో నవతెలంగాణ క్యాలెండర్-2023ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అనుదినం జనస్వరం తో నవ తెలంగాణ పత్రిక ప్రజల సమస్యలను వెలికితీయడంలో ముందంజలో ఉందని అన్నారు. ఇక ముందు కూడా నవ తెలంగాణ పత్రిక ప్రజల పక్షాన ముందుండి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వసంతరావు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యంలో ఎవరు ఏం చేయాలో చర్చ జరగాలి : పుట్ట మధు

నవతెలంగాణ -మహాముత్తారం

బడుగు బలహీనవర్గాలు మృతి చెందితే వారి శవాలతో చేసే రాజకీయాలను ఎదిరించే రోజులు రావాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జీ, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన లింగమల్ల మహేష్ పోలీస్ రిక్రూట్‌మెంట్ లో మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. లింగమల్ల మహేష్ మంచి క్రీడాకారుడని, పోలీస్ కావడమే జీవితాశయంగా పెట్టుకున్నాడని తెలిపారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. మంథని నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఎవరైనా చనిపోతే ఆ శవాలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు ఏ మాత్రం ప్రతిపక్ష పాత్ర పోషించడంలేదని అన్నారు. పదవుల కోసం ఆరాటపడుతున్నారే తప్ప ప్రజా సమస్యలపై ఏనాడు స్పందించడంలేదన్నారు. నాటి నుంచి నేటి వరకు శవాలను వాడుకుని పేద వర్గాల ఓట్లను దండుకోవాలని ఆలోచన చేస్తున్నారే తప్ప మృతుల కుటుంబాలకు ఏ విధంగా సాయం చేయాలని ఆలోచించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఇప్పటి వరకు ఏ కుటుంబానికైనా పది పైసల సాయం అందించారా అని ప్రశ్నించారు. నాడు మంథని మధూకర్ నుంచి ఇప్పటి మహేష్ వరకు ఇదే పరిస్థితి ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఏం చేయాలనే చర్చ జరగకపోవడంతో అనేక రంగాల్లో బహుజనులు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 40ఏండ్లుగా మీ కుటుంబానికి మహాముత్తారం, మహదేవ్‌పూర్, మల్హర్, మండలాల ప్రజలు అండగా నిలిచారని, వారికి సాయం చేసే యోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మహేష్ కుటుంబాన్ని ఆదుకునేలా కృషి చేస్తానని, అవకాశం వస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని రక్షించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-శాయంపేట

భూకబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని రక్షించి, చుట్టూ ట్రెంచ్ నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం తహసిల్దార్ చలమల్ల రాజుకు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్. 632/1, 633 భూమిని కొంతమంది వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని, అట్టి భూములను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. పేదలు అనేకమంది స్థలాలు లేక అవస్థలు పడుతూంటే కొంతమంది భూకబ్జాదారులు, రియల్ ఎస్టేటర్లు ప్రభు త్వ భూములను ఖబ్జా చేస్తూ కోట్లాది రూపాయల విలువ చేసే భూములను కా జేస్తున్నారని ఆరోపించారు. పెద్దకోడెపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. భూములను పరిరక్షించి పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలకు కేటాయించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఈ భూములను కేటాయించి పేదలకు డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఈ భూములను ప్రభుత్వం రక్షించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు పంచుతామని వారు తెలిపారు..



పశుమిత్రలకు వేతనం నిర్ణయించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశువైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న పశుమిత్ర లకు వేతన నిర్ణయించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో పశు మిత్రులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏవో మహేష్ బాబు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పశు మిత్రలు ఎలాంటి పారితోషికం లేకుండా జంతువులకు ఆరోగ్యకరమైన సేవలను చేస్తు న్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది పశుమిత్రులు గత 8 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారన్నారు. ఇందులో ఎక్కువ మంది మహిళలే ఉన్నారని అన్నారు. వారి గ్రామాలతోపాటు సబ్ సెంటర్ పరిధిలో పశువైద్య సేవలు అంది స్తున్నారన్నారు. వారికి ఎలాంటి పారితోషికం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వమే బాధ్యత తీసుకొని పశు మిత్రులకు పారితోషకం గానీ, వేతనంగానీ నిర్ణయించాలని కోరారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతోపాటు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పసుమిత్ర సంఘం నాయకులు రాజేశ్వరి, ఎండి నసీమా, అలిపురం కల్పన, చిలుకల సునీత, పోతన వేణి రమాదేవి, వంగ స్వర్ణలత, వంగ మమత, ఆకుతోట కష్ణవేణి, వంగ వనిత తదితరులు పాల్గొన్నారు.



'ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి'

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట, ఏనకపల్లి, కిష్టరావుపేట గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, బ్యాంకు మాజీ చైర్మన్ వామన్ రావు కోరారు. సోమవారం డిపో మేనేజర్‌కు వారు విన్నవించి మాట్లాడారు. ఈ మూడు గ్రామాల నుండ సూరారం హైస్కూల్, మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలకు 30 మంది విద్యార్థులు నిత్యం వెళ్తుంటారన్నారు. బస్సు సౌకర్యం లేక ఆటోలో ప్రయివేటు వాహనాల్లో వెళ్తూ చార్జీల భారంతో నష్టపోతున్నారన్నారు. మరి కొంతమంది చదువుకోలేకపోతున్నారని అన్నారు. నిత్యం వరంగల్ భూపాలపల్లి మహదేవపూర్ మండల కేంద్రానికి గ్రామస్తులు రాకపోకలు సాగిస్తుంటారని, వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయం, మందరగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు సోమవారం వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మమతా నాగరాజు, మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు, ఆలయ చైర్మెన్ శ్రీనివాస్, ధర్మకర్తలు, ధార్మిక సేవాపరులు, ప్రముఖులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న కలెక్టర్

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను సోమ వారం ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య సకుటుంబ సపరివారంగా దర్శించుకున్నారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధమైన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, ఎండోమెంట్ సిబ్బంది వారికి స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ పగిడిద్దరాజు, గో విందరాజు వనదేవతలకు పసుపు కుంకుమ, చీర, సారే సమర్పించి మొక్కు లు చెల్లించారు. పూజారులు ఎండోమెంట్ సిబ్బంది ములుగు జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్యను, వారి బంధుమిత్రులను సత్కరించారు.

పూజారులు, ఎండోమెంట్ అధికారులతో చర్చ

వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు జరిగే మేడారం మినీ జాతర ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, వివిధ అంశాలపై ఎండోమెంట్ అధికారులు, పూజారులు, తహసిల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ చిడం బాబురావుతో చర్చించారు. అనంతరం కలెక్టర్ కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ మినీ జాతరకు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మినీ జాతరకు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్, మేడారం సర్పంచ్ బాబురావు, సిబ్బంది, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పూజారులు కాక సారయ్య, కిరణ్, కొక్కెర కష్ణయ్య, మునేందర్, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, అధికారులు క్రాంతి, జగదీశ్వర్, రాజేశ్వరరావు, బాలకృష్ణ, రఘుపతిరావు, మధు ఎండోమెంట్ సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

'సందర్శకుల ఇలవేల్పు నాపాక దేవాలయం'

నవతెలంగాణ-చిట్యాల



స్థానిక ప్రజల ఇలవే ల్పు నాపాక సర్వతో భద్ర లక్ష్మీనరసింహస్వామి దేవాల యం అని ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. సోమవారం మండలంలోని నైన్‌పాక గ్రామంలో సర్వతోభద్ర శ్రీ లక్ష్మీనరసింహస్వామి నాపాక దేవాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసి వారు మాట్లాడారు. దేశంలోనే ప్రాముఖ్యత ఉన్న దేవాలయం సర్వతోభద్ర శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఎంపీడీఓ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ..

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీ దుర్వాసులచార్యులు. శ్రీనివాస చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి ఆర్ఎస్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కటంగూరి రామ్‌నర్సింహారెడ్డి, పారిశ్రామికవేత్త ఏఎల్ఎస్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు తాళ్లపల్లి గోవర్ధన్, మూల శ్రీనివాస్, బటిక స్వామి, బూర రాజగోపాల్, సుదర్శన్ పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి పండగ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల వ్యాప్తంగా సోమ వారం ముక్కోటి ఏకాదశి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. చల్వాయి పస్రా గోవింద రావు పేట గ్రామాల్లోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గోవిందరాజుల స్వామి ఆలయంలో ఉదయ భాస్కర స్వామి, బోల్లే పల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో సంతోష చార్యులు, శ్రీ కోదండ రామాలయంలో అచ్యుత రామయ్య పూజలు చేశారు. ఎస్ఐ సీహెచ్ కరుణాకర్ రావు కుటుంబ సమేతంగా పూజలు చేశారు.

'సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'


నవతెలంగాణ-గణపురం


సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్‌తో తెలంగాణ బొగ్గు గని కేంద్ర కమిటీ నాయకులు రత్నం సమ్మిరెడ్డి, బడిదల సమ్మయ్య, సదానందం, నర్సింగరావు అన్నారు. మండలంలో వారు విలేకర్లతో మాట్లాడారు. కార్మికులకు పర్మినెంట్ రెస్ట హాల్ కట్టించాలని, డిపార్మెంటల్ సేఫ్టీ కమిటీ మైన్స్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు నైట్ షిఫ్ట్ లో పనిచేసే కార్మికులకు సూపర్వైజర్లకు నైట్ షిఫ్ట్ షెడ్లు కట్టించాలన్నారు. పలు సమస్యలు ప్రాజెక్టు ఆఫీసర్‌కు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బ్రాంచ్ కమిటీ నాయకులు ఎం సుదర్శన్ జగత్ రావ్. శంకర్, ఫిట్ సెక్రటరీలు రామచందర్, మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ- ములుగు

జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని డాటా ఆపరేటర్లు విజయవంతం చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లం అప్పయ్య కోరారు. స్థానిక మండల ప్రజా పరిషత్ అభివద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని డాటా ఎంట్రీ ఆపరేటర్స్‌కు కంటి వెలుగు కార్యక్రమం అప్లికేషన్ పై సోమవారం శిక్షణ ఇచ్చారు. డీఎంహెచ్ఓ పాల్గొని మాట్లాడుతూ శిక్షణలో అన్ని విషయాలను పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. కంటి వెలుగు క్యాంపు సందర్భంగా పేషెంట్లకు సంబంధించిన వివరాలన్నీ కంటి వెలుగు యాప్‌లో పొందుపరచాలన్నారు. టెక్నికల్ సమస్యలుంటే డిస్ట్రిక్ట్ డాటా మేనేజర్ ప్రవీణ్ కు తెలియజేయాలన్నారు. ఈ శిక్షణలో డిస్ట్రిక్ట్ డాటా మేనేజర్ ప్రవీణ్ డాటా ఎంట్రీ ఆపరేటర్స్‌కు యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. కొత్తగా డాటా ఎంట్రీ ఆపరేటర్స్‌గా వచ్చిన వారికి కంటి వెలుగు కార్యక్రమం పై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ ఎం సరిత ఆప్తాల్ మజిస్ట్ రాజన్న, హెచ్ఈ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.





'గోసంరక్షణలో భాగస్వాములు కావాలి'

నవతెలంగాణ-గణపురం



గోవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు ధర్మకర్త, పారిశ్రామికవేత్త అట్లూరి వెంకటలక్ష్మి నరసింహారావు అన్నారు. సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ ఆయనను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏవీఎల్ఎన్ రావు తండ్రి శివాజీ రావు, సోదరుడు శ్యామ్ జ్ఞాపకార్థం ఐదు బస్తాల దానాను గోశాలకు అందజేశారు. కాగా ఏవిఎల్ఎన్ రావు దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.

ప్రభుత్వమే సరఫరా చేయాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వమే నాణ్యమైన కోడిగుడ్లను సరఫరా చేయాలని ఏఐటీయూసీ నాయకురాలు సామ సమ్మక్క అన్నారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమ్మక్క మాట్లాడుతూ... ప్రభుత్వం ఇస్తున్న కోడిగుడ్డు ధరకు మార్కెట్లో లభించే కోడిగుడ్డు ధరకు ఏమాత్రం పొంతన లేదన్నారు. దీంతో నష్టం జరుగుతున్నందని అన్నారు. పెంచిన వేతనాలను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరలో జరగబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కమల భారతమ్మ కొమురమ్మ సమ్మక్క, మణెమ్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి 'బ్రిలియంట్' ఘన సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని బ్రిలియంట్ గ్లామర్ హస్కూల్ లో ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన ఇదే గ్రామానికి చెందిన నార భాగ్యలక్ష్మి-సమ్మయ్య కొడుకు నార గణేష్ ఇటీవల కేంద్ర ప్రభుత్వ తపాలా శాఖ బీపీఎం ఉద్యోగం సాధించాడు. ఇందుకు పాఠశాల కరస్పాండెంట్ వాల శశిధర్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించి సోమవారం పూర్వ విద్యార్థి గణేష్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందానికి గణేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పలు పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ తెలిపారు. మండల కేంద్రంలో చేరికల కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు బేత వెంకటేష్, కన్వీనర్ బత్తుల అరవింద్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది వరకు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు నరేందర్ తెలిపారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క పై అభిమానంతో కాంగ్రెస్ లో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో యూత్ నాయకులు ఓడెల సుదీర్, కుర్సం రమేష్, చేట్టుపల్లి ముకుందం, కోడెల నరేష్, బబేత శ్రీనూ, బోడ సతీష్, భూర్గుల సతీష్, యువకులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కొత్తపేటకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కూకట్ల శ్రీనివాస్ తండ్రి ఎర్ర నర్సయ్య ఇటీవల మృతిచెందారు. సోమవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటామని ఏ ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, కొత్తపేట గ్రామ కమిటీ అధ్యక్షులు చిట్టీమల్ల బాలకష్ణ, సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, ఎంపెల్లి చందర్ రావు, దేవెందర్, శ్రీకాంత్, చంటి పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని చింతల్లపల్లికి చెందిన కోడెల మల్లయ్య ఇటీవల మృతిచెందాడు. స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ అకుల రమేష్ మంజుల రూ.5వేలు ఆర్థిక సహాయంగా వారికుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో కోడెల సమ్మయ్య, నరేష్, మున్నూరుకాపు సంఘం కోశాధికారి సాదుల రవీందర్, నాయకులు ర్యాకం రవీందర్,కోడెల రాయమల్లు, కోడెల సదానందం అకుల వెంకటస్వామి, చెరీ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థి గుల్లపెల్లి శరత్‌కుమార్ సోమవారం సౌండ్ సిస్టం అందజేపసినట్టు ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 1987-88 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన శరత్ కుమార్ రూ.11500 విలువైన సౌండ్ సిస్టం పూర్వ విద్యార్థుల సంఘం తరపున బహుకరించినట్టు తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.కేశవరావు పూర్వ విద్యార్థుల సంఘం సేవలను కొనియాడారు. ఎంఈఓ గొంది దివాకర్, ఉపాద్యాయులు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి క్రాంతి, సంమేశ్వరావు, చంద్రారెడ్డి, సాంబశివుడు, రామరాజు పాల్గొన్నారు..

అనాథ బాలలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిద్నేపల్లి గ్రామానికి చెందిన బాల్నే తిరంపతి (ఉపసర్పంచ్) ఇటీవల ఆత్మహత్య చెసుకున్నాడు. బాధిత కుటుంబాన్ని సోమవారం కుర్రు నాగయ్య పరామర్శించారు. మృతుడి భార్య గత సంవత్సరం చనిపోగా వారి కూతుర్లు శ్రీనిత, శ్రీనిక అనాథలయ్యారు. వారికి రూ.2వేలు ఆర్థికసాయం అందించి వారి ఉన్నత చదువులకు తనవంతు సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అంతే కాకుండా ఒక అమ్మాయికి చదువు పూర్తయ్యే వరకు తనదే బాధ్యత అని హామీనిచ్చారు.

ముగిసిన విశారదన్ స్వరాజ్య పాదయాత్ర

నవతెలంగాణ-గణపురం

ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్న పాదయాత్ర బుద్ధారం గ్రామంతో సోమవారం ముగిసిపోయి వెంకటాపురం మండలం చేరుకుంది. పాదయాత్ర 294వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు పదివేల కిలో మీటర్లు ప్రజలు స్వరాజ్య పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ముందుగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొత్తురి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, మండల అధ్యక్షులు కొగిల జితేందర్, ప్రధాన కార్యదర్శి కుర్రాడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ- తాడ్వాయి

తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన అల్లెం కోదండపాణి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. సోమవారం బాధిత కుటుంబాన్ని 1993- 94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పరామర్శించి అండగా నిలిచారు. గురువులు ఓంబ్రహ్మం ఆధ్వర్యంలో క్లాస్ మెంట్స్ అసోసియేషన్ మెంబర్ తాసిల్దార్ చందర్ నరేష్, మరో తాసిల్దార్ సూర్యనారాయణ, కొమరం ప్రభాకర్ (పేసా), పీజీ హెచ్ ఎం పులుసుం శ్రీనివాస్, ఎంపీడీవో కరణ్ సింగ్, జిసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, తదితరుల ఆధ్వర్యంలో కోదండపాణి భార్యకు రూ. 22000 ఆర్థిక సాయం చేశారు. రోసా అసోసియేషన్ ఏర్పాటు చేసి పూర్వ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ఆదుకుంటున్నామన్నారు. పాపయ్య, వెంకటేశ్వర్లు, సారంగపాణి, భవాని శంకర్, హనుమంతరావు, రామారావు, ఆదినారాయణ, సాయిబాబు, సంతోష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లయ్య ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు ఆర్థిక సహాయం అందించారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు తాహసిల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. మూడు రోజుల్లో ఏవెన్యూ ప్లాంటేషన్ల పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. మొక్కల సంరక్షణకు ట్రీ-గాడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై పశువుల సంచారంతో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వీటి నివారణకు పశువుల కాపర్లతో, పశువుల యజమానులతో సమావేశమై అవగాహన కల్పించాలన్నారు. తాహసిల్దారులు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి ధరణి గురించి వివరించాలన్నారు. వరదల సమయంలో లోతట్టు



ప్రాంతంలో నష్టపోయిన వారి వివరాల నివేదిక సమర్పించాలన్నారు. ఈ-హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమంలో భాగంగా రీటెస్ట్ కార్యక్రమం వైద్య సిబ్బందితో నిర్వహించాలని అన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో సెల్ కౌంటర్స్ పనితీరు మెరుగుపర్చుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్యను ఉద్యోగులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ చేశారు. అదనపు కలెక్టర్



వైవి గణేష్, డీఆర్ఓ రమాదేవి, జెడ్పీసీఓ ప్రసూన రాణి, డీఆర్డిఓ నాగ పద్మజ, డీపీఓ వెంకయ్య, డీఎంహెచ్ఓ అప్పయ్య, సిపిఓ ప్రకాష్, డీసీఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డీపీఆర్ఓ రఫిక్, డీఏఓ గౌస్ హైదర్, డీఎస్ఓ అరవింద్ కుమార్‌రెడ్డి, జిల్లా మేనేజర్ శ్రీరాములు, డీఈఓ పానిని, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత, కలెక్టరేట్ ఏవో విజయ భాస్కర్, తహసీల్దార్‌లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాస్, ఎంపిడిఓ లు ఎక్బల్, రాజ్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి ధరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 11 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డీఆర్‌డీఓ పురుషోత్తం, డీడబ్ల్యూఓ, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక సిద్ధం చేయాలి

జిల్లాలో వివిధ శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగుల, అధికారుల హాజరు వివరాలు పకడ్బందీగా నమోదు చేసేందుకు ప్రణాళికలు తయారు చే



యాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు, సాధించాల్సిన లక్ష్యాలు, ప్రజలకు అందించే సేవలు తదితర అంశాల పై సోమవారం అన్ని జిల్లా అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు శాఖలలో అధికారులు కార్యాలయాలకు సకాలంలో రావడంలేదని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నట్టు తన దష్టికి వచ్చిందని అన్నారు. నూతన సంవత్సరం నుంచి నిర్లక్ష్యం వీడి పకడ్బందీగా విధులు చేపట్టేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో అత్యధికంగా నిర్లక్ష్యం కనిపిస్తుందని అన్నారు. మహాముత్తారం పిహెచ్‌సిలో ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు ఎవరూ రాలేకపోయారన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల హాజరు వివరాలను బయోమెట్రిక్ ద్వారా గానీ, యాప్ ద్వారా గానీ పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి పని వివరాలు ప్రతి నెలా నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు సమర్పించాలన్నారు. అన్ని విధాల వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు అధికారుల సామాజిక మాధ్యమాల్లో విస్తత ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవలను వినియోగించుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి

న్యాయ సేవలను సద్వినియం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు అన్నారు. సామాన్య ప్రజలకు న్యాయ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు డిస్ట్రిక్ లీగల్ సెల్ అథారిటీ సర్వీస్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ సర్వీస్‌ను ప్రారంభించారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సామాన్య ప్రజలకు న్యాయ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వర్చువల్ విధానంలో లీగల్ సెల్ అథారిటీ సర్వీస్ ప్రారంభించినట్లు తెలిపారు. లీగల్ సెల్ అథారిటీ సర్వీస్ ఆధ్వ



ర్యంలో ఉచితంగా సూచనలు సలహాలు ఇస్తారన్నారు. సబ్ జడ్జి జయరామ్ రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్ర రావు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసచారి, జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రారంభం

ములుగు : ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను జిల్లా కోర్టు ప్రాంగణంలో సోమవారం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు.



జస్టిస్ పి నవీన్‌రావు, హైకోర్టు న్యాయమూర్తులు, ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి-కం-చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ములుగు పీపీపీ లలిత శివజ్యోతి, సీనియర్ సివిల్ జడ్జి డిఎల్ఎస్ఏ కార్యదర్శి టి మాధవి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి రామమోహన్‌రెడ్డి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె సౌఖ్య పాల్గొన్నారు. ములుగు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలుగు చంద్రయ్య, సెక్రెటరీ కొండి రవీందర్, ట్రెజరర్ బానోత్ స్వామి దాస్, ఏపిపి పావని, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : బీఆర్ఎస్

నవతెలంగాణ-చిట్యాల



అన్ని వర్గాల ప్రజల అభివద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నిరుపేదలకు రూ.5లక్షలతో స్వంత ఇంటి నిర్మాణం చేపట్టి ఇస్తామంటూ అప్లికేషన్స్ తీసుకుంటున్న కాంగ్రెస్‌ను నమ్మొదని అన్నారు. ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ ప్రజలను మోసం చేస్తే సహించబోమని అన్నారు. అభివద్ధిలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ ప్రభుత్వంను విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు చిలుముల రమణాచారి, పెరుమాండ్ల రవీందర్, సిరిపురం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యార్థులు ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు కొమరపాలం సమేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రగతిని సాధించాలన్నారు. ఇందుకు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర ఉండాలని అన్నారు. ప్రభుత్వం ఉదయం సాయంత్రం స్పెషల్ క్లాస్ లు నిర్వహిస్తున్నదని, వారిని సమయానికి స్కూల్ పంపించాలన్నారు. అనంతరం ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు దివాకర్ మాట్లాడుతూ.. విద్యార్థుల హాజరుశాతం పెంచడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, నర్సయ్య,బాబుదొర, సక్కునాయక్, జయశ్రీ,పరిమళ, హేమలత, సమ్మయ్య, వెంకటేష్, కందిక ,రాజు,రామరాజు. ఎస్ఎంసీ చైర్మన్ పుష్పలత, క్రాంతి, తల్లిదండ్రులు రాజు,నూరున్,చారి, తిరుపతి, పాల్గొన్నారు.

పునరావాస ప్యాకేజీ డబ్బులు రాలేదని...

- పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం..



నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఓసి త్రీ పునరావాస ప్యాకేజీ డబ్బులు రాలేదని ఓ రైతు ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... గణపురం మండలం పరుశరాంపల్లి గ్రామానికి చెందిన జిట్టబోయిన సాంబయ్య ప్రస్తుతం బీజేపీ మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు. ఆయన సొంత గ్రామం నగరంపల్లి శివారు మాధవరావుపల్లిని సింగరేణి ఓసి త్రీలో తరలించడంతో పరశురాంపల్లి గ్రామంలో ఉంటున్నాడు. తనకున్న వ్యవసాయ భూమిలో టేకు మొక్కలు పెంచాడు. ఓసిత్రీలో మొక్కలు కోల్పోగా మొక్కలను ఒక్కొక్కటి కొలసి నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంది. కానీ, అప్పటి ఫారెస్ట్, సింగరేణి అధికారులు. కుమ్మక్కై తప్పుడు కొలతలు కొలిచారు. దీంతో సాంబయ్య ఆయన భార్య కలిసి టేకు మొక్కల ప్లాంటులో ధర్నా చేశారు. స్పందించిన అధికారులు తప్పు జరిగినట్టు ఒప్పుకుని రీ సర్వే చేసి నష్టపరిహారం ఇస్తామని సాంబయ్యకు హామీ ఇచ్చారు. కొన్నేండ్లుగా పరిహారం ఇవ్వకపోవడంతో కోర్టును ఆశ్రయించాడు. ఈక్రమంలో ప్రజావాణిలో సమస్యలు పరిష్కారం అవుతాయనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్నా ఫలితం లేకుండా పోయింది. దీంతో విసుగు చెందిన సాంబయ్య మరో సారి సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి కలెక్టరేట్ కార్యాలయంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సిబ్బంది గమనించి అతన్ని జిల్లా వంద పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

సంపూర్ణ విచారణకు కలెక్టర్ ఆదేశాలు

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ ప్రాంగణంలో సోమవారం ఆత్మహత్యకు ప్రయత్నించిన రైతు సంఘటన పై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వివరణ ఇచ్చారు. 2019 లో సింగరేణి భూ సేకరణ అంశంలో అన్యాయం జరిగిందని మనస్థాపనకు చెందిన గణపురం మండలానికి చెందిన రైతు జిట్టబోయిన సాంబయ్య ప్రజావాణిలో దరఖాస్తు చేయకుండానే పురుగుల మందు తాగాడని, పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని కలెక్టర్ తెలిపారు. సదరు రైతు భూ సేకరణకు సంబంధించిన పూర్తి విచారణ చేపట్టడానికి ఆదేశాలు జారీ చేశామన్నారు. గతంలో 10 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న సమస్యను (మల్లారం మండలం తాడిచర్ల గ్రామంలో) సైతం ఇటీవల పరిష్కరించి 300 మందికి పరిహారం అందించామని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దష్టికి తీసుకు రావాలన్నారు. అనవసరంగా తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు.



వడ్ల కళ్ళం ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధి మద్దులపల్లి గ్రామంలో సోమవారం మ్యూటువల్ ఏడీఐడీఈడీ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కళ్ళం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు బల్నే శ్రీనివాస్‌రెడ్డి, సెంటర్ ఇన్‌చార్జి రహమాన్, హమాలీ మేస్త్రి చకినరపు వెంకయ్య, సంతోష్, బాపు, నరేష్, శశి కుమార్, వేల్పుల సురేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



'ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి'

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 27 దరఖాస్తులు రాగా వాటిలో 12 ధరణి భూ సమస్యలు వద్ధప్య పింఛన్లు స్వయం ఉపాధి వంటి సమస్యలకు సంబంధించిన15 దరఖాస్తులను డిఆర్ఓ రమాదేవితో కలసి స్వీకరించారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలి : ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా సేవే లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 21 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. విచారణ జరిపి వారికి న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ కషి చేయాలన్నారు. మహిళా భద్రతకు పెద్దపీట వేయాలని, ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో ప్రజలతో స్నేహపూర్వకంగా మసులుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలన్నారు.



అంబట్‌పల్లిలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో సోమవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టులు గ్రామాల్లో సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్‌కుమార్ మాట్లాడారు. అభివద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించొద్దని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సన్నద్ధమవ్వడంపై అవగాహన కల్పించారు. గ్రామ కూడళ్ళలో, గ్రామ శివారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అధికారులు ఆయురారోగ్యాలతో జీవించాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు


అధికారులు ఆయురారోగ్యాలతో జీవించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్, ములుగు ఎస్సై ఓంకార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ మాజీ చైర్మన్ బైకానీ ఓదెలయాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముడతనపల్లి మోహన్, గడ్డమీది భాస్కర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్ కుమార్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు పావ, సర్పంచులు చందకుమార్, మాలోత్ రవీందర్, మోరే రాజయ్య, వెంకటస్వామి, నాయకులు అజారుద్దీన్, రవి, ప్రసాద్, శ్రవణ్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా పనిచేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

ఉద్యోగులందరూ నూతన సంవత్సరంలో ఉత్సాహంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అభివద్ధి దిశగా పయనింప చేయాలని జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు ఆధ్వర్యంలో సంఘం బాధ్యులు ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్జిఓ యూనియన్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. టీఎన్జిఓ జిల్లా కార్యదర్శి పోలు రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్, రాజేశ్వర్, కోశాధికారి లాల్ నాయక్, ఉపాధ్యక్షులు మహేందర్, కుమారస్వామి, అనంతచారి, చైతన్య, సహ కార్యదర్శులు, గౌస్, శ్రీధర్, వినోద, ఈశ్వర్, శంకర్, విద్యాసాగర్, మహేందర్, పబ్లిసిటీ సెక్రటరీ, భస్కర్, సుధాకర్, శమ పర్వీన్, మహిళల విభాగం నుంచి చైతన్య, మేఘన, సరిత, వర్ష, జసింత, ప్రనుష, శ్రీవాణి, స్రవంతి, ఇందిరా, మానస, భవిత, గోవిందారావుపేట యూనిట్ అధ్యక్షులు పాషా, వాజేడు యూనిట్ అధ్యక్షులు ప్రణవ్‌రాజ్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌లతో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న ప్రజల దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగు సూచనలు చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్ నివేదిక పరిశీలించి వాటి యొక్క శాఖల వారీగా వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను అదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సంబంధించిన 44, డిపిఓ 2, డిఆండిఓ 2, ఎస్సీ కార్పొరేషన్ 3, హౌసింగ్ 2, పోలీస్ 2, మున్సిపల్ 6, కలిపి 65 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. నివేధిక ఈరోజు తయారు చేసి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విభజన హామీలు అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి



నవతెలంగాణ-బయ్యారం

విభజన హామీలను వెంటనేఅమలు చేయాలని సీపీఐజిల్లా కార్యదర్శి విజయ సారథి అన్నారు. సోమవారం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం గంగరబోయిన రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ సంపూర్ణ స్వాతంత్రం కోసం, దేశ సమగ్రత సమైక్యత కోసం, భూమి కోసం, భుక్తి కోసం, కార్మిక కర్షక ప్రజల సంక్షేమం, అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం 98 యేళ్లుగా భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం గడిచిన 8 ఏళ్లలో సరళీకరణ విధానాలను యూపీఏ ప్రభుత్వం కంటే మరింత దూకుడుగా అమలు చేస్తుందని, ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేస్తున్నదని ఆయనవిమర్శించారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు హామీ అటుకెక్కిందని, కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నింటిని పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా సవరణలు చేస్తుందని, ప్రణాళికబద్ధంగా తన హిందుత్వ ఎజెండాను కొనసాగిస్తుందన్నారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారంను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కేంద్ర ప్రభుత్వంపై ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబడిన శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు జంపాల వెంకన్న, పుసులూరి రంగయ్య, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, కళింగ రెడ్డి, రాజు, వీరన్న, స్వామి, నాగేశ్వర రావు, ధూపాటి జనార్ధన్, ఇరుగు వెంకటేష్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-గార్ల

మండలంలో ఉన్న ఆటో టాక్సీ, గూడ్స్ రవాణా, స్కూల్ బస్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఉన్న ఆటోఅడ్డాలపై కార్మికులను కలిసి ప్రచారం చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల నాలుగో తేదీన మానుకోట జిల్లా కేంద్రానికి రవాణా రంగ కార్మిక సంఘం యాత్ర వస్తుందని ఈ యాత్రలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఉన్నత చదువులు చదివిన ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడంతో ఆటో టాక్సీలు, గూడ్స్ రవాణా, స్కూల్ బస్‌లను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయక పోగా వివిధ రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. కేరళ రాష్ట్రంలో వామపక్ష ప్రభుత్వం ఏర్పాటు చేసిన విధంగా ఒక సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసి, కార్మికులకు కోరినచోట అడ్డాలు పార్కింగ్ స్థలాలని ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం రూపాయలు 10 లక్షలు, అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, పెంచిన పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు బి.కొండల్ రెడ్డి, షరీఫ్, మోహన్, రాంబాబు, శ్రీను, కొండయ్య, మహేష్, కిషన్, రాంబాబు, పూర్ణచందర్,శంకర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





సంఘర్షణ యాత్రను జయప్రదం చేయండి...

కేసముద్రం రూరల్ : కేసముద్రం స్టేషన్ లోని గాంధీ సెంటర్లో ఆటో డ్రైవర్స్‌తో సీఐటీయూ మండల కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ రవాణా రంగా కార్మికుల సమస్యలు పరిష్కరణ కోసం ఈనెల4న మహబూబాబాద్ జిల్లాలో ఉదయం 10గంటలకు బస్టాండ్ సెంటర్లో జరిగే రవాణారంగ కార్మికుల సంఘర్షణ యాత్రలో పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అజాం ఖాన్, మై మూద్, ఎల్.వెంకన్న, మహేష్, సురేష్, సతీష్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

రొయ్యల పెంపకం...ఆదాయానికి మార్గం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రొయ్యల పెంపకం ఆదాయానికి మార్గమని మత్స్యశాఖ ఏడి భారతి, జిల్లా మత్స్యశాఖ అధికారి అల్లు నాగమణి అన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఉన్న పెద్ద చెరువులో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఉచిత రొయ్య పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఏడి భారతి మత్స్యశాఖ జిల్లా అధికారి అల్లు నాగమణిలు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్‌తో కలిసి రొయ్య పిల్లలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నది తెలంగాణ సర్కారు అని,వారు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటునందిస్తున్నదన్నారు. చేప పిల్లల పంపిణీతో పాటే రొయ్యలను నీటిలో వదిలే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కొత్త సంపదను సృష్టించేందుకు చేపల రొయ్యల పెంపకం దోహదపడుతుందని తెలిపారు. చేపలు, రొయ్యల పెంపకం రాష్ట్రంలో చాలామందికి ఇది ప్రధాన ఆదాయ వనరుగామారిందన్నారు. పెంపకందారులే కాకుండా, అమ్మకాలు సాగించేవారు, చేపలతో ఇతర ఉత్పత్తులు తయారుచేసేవారు..ఎంతోమంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. జిల్లాలోని అమ్మాపురం చెరువుకు 50 వేలు, బొడ్లాడకు 42 వేలు పేరుమండ్లకు 63 వేలు,గుండప్ప చెరువుకు 50 వేలు,రావిలాలకు 45 వేలు, చిట్యాల 50 వేలు,హరిపిరాలకు 47 వేల రొయ్య పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కొత్తూరు రమేష్, మత్స్యశాఖ అధికారులు తూర్పాటి విష్ణు,అమ్మాపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధాన కార్యదర్శి కాగు సాయిలు, ఉపాధ్యక్షులు గుంటుక ముత్తయ్య, కుల పెద్దలు గుంటుక భిక్షం, కాగు భాస్కర్, పాక కనకయ్య, గుంటుక యాకన్న, వెంకన్న, సోమయ్య,నీలం ఐలయ్య, కాగు సుధాకర్, గుబ్బ ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన స్వీపర్లను విధుల్లోకి తీసుకోవాలి

కలెక్టర్‌కు సీఐటీయూ వినతి

నవతెలంగాణ-జనగామ

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 11 నెలల నుండి పని చేస్తున్న ఆరుగురు స్వీపర్లను తొలగించారని వారిని వెంటనే యథావిధిగా విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లో స్వీపర్ కార్మికులు కలెక్టర్ శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి విజేందర్‌లు జిల్లా కలెక్టర్ శివలింగయ్యను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ వారిని అవుట్సోర్సింగ్ పరిధిలో తీసుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. ఈకార్యక్రమంలో స్వీపర్ కార్మికులు నగర సునీత, బొల్లం విజయ, గోలి సునీత, తిప్పారపు విజయలక్ష్మి, జోగు పుష్ప, అలేఖ్య పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో ముదిరాజుల సంఘానికి తమవంతుగా సహకారాన్ని సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి దంపతులు సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అన్నీ వర్గాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. ముఖ్యంగా ముదిరాజ్ సంఘం సభ్యులు, తమ సమస్యలు వ్యక్తం చేయడంతో పరిష్కారం చేయడమే గాక, పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళంగా అందించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు బోయిని ఎల్లయ్య, గ్రామ ముదిరాజ్ పెద్దలు నీల వెంకట్ నర్సు, గుర్రం బిక్షపతి, నారదాస్ కుమార్ స్వామి నీల కుమారస్వామి, నల్ల రాజయ్య, మావురపు నర్సయ్య, పండుగ మల్లేశ్, రొయ్యల పెద్దాపురం, నల్ల సాంబరాజు, చోక్కం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా : సర్పంచ్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి భరోసాగా నిలుస్తుందని వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో సోమవారం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బైరు అనిల్ రూ.60,000, వంగ సోమయ్య రూ.30,000, నలమాస సుజాత రూ.27,500 అనే ముగ్గురు బాధితులకు మంజూరైన మొత్తం రూ.1,17,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోలగాని శ్రీనివాస్, పోరెడ్డి వీరారెడ్డి,వార్డు సభ్యులు,నాయకులు,పెద్దలు పాల్గొన్నారు.

వేతనం నిర్ణయించి పని భద్రత కల్పించాలి

కలెక్టర్‌కు సీఐటీయూ వినతి



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు వైద్య ఆరోగ్య శాఖలో పశుమిత్రులుగా సేవలందిస్తున్న వారిని గుర్తించి ప్రభుత్వ వేతనాలు నిర్ణయించి పని భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లో సిఐటియు ఆధ్వర్యంలో పశుమిత్ర కార్మికులు కలెక్టర్ శివలింగయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2500 మంది పశుమిత్రలు గత 8 సంవత్సరాల నుండి ఎలాంటి వేతనం తీసుకోకుండా పాశు వైద్య ఆరోగ్య శాఖలో పశువులకు సేవలందిస్తున్నారని తెలిపారు. రైతులకు సంబంధించిన జంతువుల ఆరోగ్య సమస్యలను రాత్రనకా.. పగలనకా... రైతులు పిలువగానే వెళ్లి వ్యాక్సిన్లు, టీకాలు, నట్టల మందులు,వ్యాధి నివారణ చర్యలు చేపడుతున్నారు అన్నారు. ఇందులో ఎక్కువ మంది మహిళలే ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటున్నది, ఇప్పటికీ వారికి వేతనం ఇవ్వాలని నిర్ణయించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పశుమిత్రాలను గుర్తించి వేతనం ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంచు విజయేందర్, పశుమిత్ర యూనియన్ జిల్లా నాయకులునజియా బేగం,నాయకులు సంకటిఅనిత, కొంగరి మంగమ్మ, సరళ, సంధ్య, పద్మ, రజిత, శ్యామల, మమత, పట్న శ్రావణి, స్వప్న, రాజేశ్వరి, సునీత, మౌనిక, రేణుక, నిర్మల, సరిత, మంజుల తో పాటు జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన పశువు మిత్రులు పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే సంప్రదించండి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆయిల్ ఫామ్ సాగులో, డ్రిప్పు ఇరిగేషన్‌లో మొక్కల పంపిణీలో సమస్యలు ఉంటే తమను సంప్రదించాలని జిల్లా ఉద్యానవన శాఖ-పట్టు పరిశ్రమ శాఖ అధికారి కేఆర్ లలిత సోమవారం తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 1700 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటడం జరిగిందని, ఏవైనా సమస్యలు ఉంటే 7013483436 ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆమె కోరారు. జనగాం ఉద్యానవన అధికారి జే.రవికాంత్‌ను నర్మెట్ట, బచ్చన్నపేట, తరిగొప్పుల రైతులు సంప్రదించాలని 7997725117, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాల గణపురం రైతులు ధీరజ్ అధికారిని 7997725118, స్టేషన్‌ఘన్పూర్, చిలుపూర్, జాఫర్గడ్, రఘునాథ్ పల్లి రైతులు సుస్మిత అనే అధికారిని 7997725375 నంబర్లలో సంప్రదించాలని ఆమె ఒక ప్రకటనలో సూచించారు.

మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర తొలి ఉప మాజీ ముఖ్యమంత్రి వర్యులు శాసన సభ్యులు తాటికొండ రాజయ్య మండల ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మండలంలోని నెల్లుట్ల గ్రామం బైపాస్‌వద్ద నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా తాటికొండ రాజయ్య హాజరై కేక్‌కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటుగా ఎంపీపీ చిట్ల జయశ్రీ, నియోజక వర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పొకల శివ, సర్పంచ్ లు మండల అధ్యక్షులు దూసరి గణపతి, దిశ కమిటీ సభ్యులు భాగ్య లక్ష్మీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వగానీ శ్రీనివాస్, సర్పంచ్‌లు కత్తుల శ్రీపాల్, పరకాల రాజు, ఎంపీటీసీ గోలి రాజిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నామాల బుచ్చయ్య, నెల్లుట్లగ్రామశాఖ అధ్యక్షులు మోటే వీరస్వామి, సీనియర్ నాయకులు బొయిని రాజు, కాటం కుమార్ స్వామి, పాక్స్ వైస్ చైర్మన్ గంగిడి రవీందర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, నర్సింగ రామ కష్ణ, జెగ్గం ఆనంద్, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, కన్నబోయిన రామ చందర్, కుంటి నర్సయ్య యువజన నాయకులు వట్టిపల్లి సంపత్, బుషిగంపల ఆంజనేయులు, దండిగా మహేష్, యూత్ మండల పార్టీ అధ్యక్షుడు గట్టగళ్ళ శ్రీహరి, రఘునాథపల్లి యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, ఎడ్ల దుర్గ ప్రసాద్, మాస్టర్ రాజు, నారగోని శ్రీనివాస్, అంబాల సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ సీపీకి శుభాకాంక్షలు తెలిపిన సంపత్



వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి రంగనాథ్‌ని సోమవారం మర్యాదపూర్వక కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మెన్, బిఎస్ఆర్ రాష్ట్ర నాయకులు సేవెల్లి సంపత్ తెలియజేశారు.

కలెక్టర్ శివలింగయ్యకు...



జిల్లా కలెక్టర్ శివ లింగయ్యని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సేవెల్లి సంపత్, లింగాల గణపుర్, రఘునాథపల్లి మండలాల అధ్యక్షులు శ్రీనివాస్, రమేష్ ఉన్నారు.

జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు జయశ్రీ



జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, లింగాల ఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డిని ఎంపిడిఓ మల్లికార్జున్ మర్యాద పూర్వకంగా సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బెలిదే వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, రూరల్ జిల్లా అధ్యక్షులు బెలిదే వెంకన్న, జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, భారత ఆహార సంస్థ ఉమ్మడి జిల్లా ఏరియా మేనేజర్ నీరజ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న సోమవారం విలేకరులతో మాట్లాడారు. రైస్ మిల్లర్లకు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం,అంతేగాక ప్రభుత్వం తరపున వారధిగా నిలిచి రైతులకు, రైస్ మిల్లర్లకు నడుమ, శాఖా అధికారులతో సమన్వయం అందిస్తూ సేవలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రైస్ మిల్లర్స్ రూరల్ కమిటీ సభ్యులు బెలిదే సతీష్, మణికాంత్, రాజశేఖర్, సంతోష్ పాల్గొన్నారు.



ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జనగామ

మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కొమ్మూరి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొవ్వూరు ప్రతాపరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేసిన సేవలను మరవలేమని కొనిడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జిల్లెల్ల సిద్దా రెడ్డి, సిద్దెంకి సర్పంచ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి,జనగామ పట్టణ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్, అడ్వకేట్ ఆలేటి సిద్దిరాములు, లింగాల నర్సిరెడ్డి, బొట్ల నర్సింగరావు,గాలి క్రిష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి,గంధమల్ల కమలాకర్, శ్రీకాంత్, మేక క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పుల : మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప రెడ్డి గారి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల అనాధ శరణయంలో కేక్ కట్ చేసి పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వగల బోయిన యాదగిరి, గొరంతల వీరన్న, యోసేపు, గొలుసుల రాజు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు అండగా మోదీ, అమిత్ షా

నవతెలంగాణ-మరిపెడ

కార్పొరేట్ శక్తులకు అండగా మోదీ, అమిత్ షా నిలిచి దేశాన్ని దొచి పెడుతున్నారని, బీఆర్ఎస్‌వీ రాష్ట నాయకుడు ప్రవీణ్ నాయక్ అన్నారు. సోమవారం ఆయన మరిపెడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ అధికారంలో వస్తే పేదల ఖాతాల్లోకి ఒక్కొక్కరికి రూ.15 లక్షల వేస్తామని చెప్పి నేటికి వేయలేదన్నారు. రూ.12 లక్షల కోట్లు దోచుకొని గుజరాత్ కార్పొరేట్ దొంగలకు మోదీ, అమిత్ షా అండగా ఉంటున్నారన్నారు. తెలంగాణపై కక్షగట్టి రైతుల పంట కల్లాల నిర్మాణాలపై అక్కసు వెళ్లగక్కుతున్నరన్నారు. నిధులు నిలిపివేస్తే జిల్లా, మండల, గ్రామ పంచాయతీల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల

అసంఘటిత రంగంలో పని చేస్తున్న భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం అండగా నిలిచి వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భవనా నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అనుబంధం అధ్వర్యంలో మండల కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రముఖ జువైలరి వ్యాపారస్తులు తునగర్ విజయ్ కుమార్ తో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంట్, ఐరన్, ఇసుక ధరలు విపరీతంగా పెరిగిన తరుణంలో బిల్డింగ్ రంగా కార్మికులకు ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శిలు జడ శ్రీను, కత్తి యాదగిరి, జిల్లా, నాయకులు ఎస్.కె.మౌలానా, లల్లు, కె.వెంకన్న, గోవింద్, టి.రవీందర్, మేస్త్రిలు, కార్మికులు ఉన్నారు.



సత్వర న్యాయం కోసం చర్యలు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రారంభం

నవతెలంగాణ-జనగామ

ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకుగాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ కే.శైలజ అన్నారు. జనగామ జిల్లా న్యాయ సేవాధికార సంస్థను కోర్టుల ప్రాంగణంలో సోమవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ వర్చువల్ విధానంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ పి.నవీన్ రావు, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థను జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.శైలజ,అదనపు కలెక్టర్, ప్రఫుల్ దేశాయ్ లు, లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు దగ్గంగా ఉచితంగా సత్వర న్యాయ సేవలు, సలహాలు సూచనలు అందించేందుకు 1987 సంవత్సరంలో ఈ చట్టం తీసుకురావడం జరిగిందని, ఎప్పుడు న్యాయ సేవలు అందించేందుకు సంస్థ ముందుంటుందని, అందుకు ప్రజలు ఈ సంస్థను వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి కోర్టు కేసులు సమస్యలు ఉన్న న్యాయ సేవ సంస్థ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం జనగామ జిల్లాలో మొదటి న్యాయ సేవ సంస్థ ద్వారా కేసును పరిష్కరించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి సీనియర్ సివిల్ న్యాయమూర్తులు పి.ఆంజనేయులు,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి పథ్వీరాజ్, అడిషనల్ జూనియర్ న్యాయమూర్తి సిహెచ్.నర్మద, జనగామ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.రామ్ మోహన్ రావు, జీపి రాంగోపాల్, పిపి. బిక్షపతి, మునిసిపల్ కమీషనర్ రజిత,మెప్మ ప్రాజెక్ట్ డైరెక్టర్. హర్ష వర్ధన్,తదితరులు పాల్గొన్నారు,

18 నుండి కంటి వెలుగు ప్రారంభం

డిఎం అండ్ హెచ్ ఓ హరీష్ రాజ్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో ఈనెల 18 నుండి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు డిఎం అండ్‌హెచ్ఓ హరీష్ రాజ్ తెలిపారు. సోమవారం డాక్టర్ బి. హరీష్ రాజ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆధ్వర్యంలో ఐఎంఏ హాల్ హాల్ లో కంటివెలుగు ఆరోగ్య కార్యకర్తలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ బి. హరీష్ రాజ్ మాట్లాడుతూ అందరు బాగా పనిచేసి జిల్లాను ముందుంచడంలో మీ పాత్ర కీలకమైనది అని, ప్రతి ఒక్కరూ ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 5 గంటవరకు వారికిచ్చిన టార్గెట్ పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజూ గ్రామాలలో అయితే 300 మందిని, పట్టణంలో రోజుకు 400మందిని ఏ రోజుకు ఆ రోజే పూర్తి చేయాలనీ ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమంను 5 మాసాలాలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏ. అంబరీష, ప్రోగ్రాం అధికారి, కేవీరాజ. రుక్మోద్దీన సౌమిత్-కృష్ణార్జున రావు మహేందర్ రెడ్డి, పురుషోత్తం పాల్గొన్నారు

యువకులు రక్తదానం చేయాలి



నవతెలంగాణ-జనగామ

రక్తదానం చేయడం ఆరోగ్యవంతులైన ప్రతి యువకుడు అలవర్చుకోవాలని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా. డి. లవకుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం స్థానిక కామాక్షి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. జనగామ జిల్లా కేంద్రంలో గల పది లయన్స్ క్లబ్‌లు జనగామ,ఆబాద్, మిలీనియం, సెంటీనియల్, సూర్య, డైమండ్స్, శ్రీసాయి, ఒంసాయి, గ్రేటర్, బి. బాయ్స్‌లకు చెందిన 50 మంది లయన్స్ రక్తదానం చేశారు. ప్రత్యేకించి జోన్ చైర్మన్ కే. రాజశేఖర్ రెడ్డి, క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు కే.ఉప్పలయ్య, బచ్చు రమేశ్, పి. వెంకట్ రెడ్డి, బి. బాలభర్వాజ్, గూడ రాజాబోస్, జి. రామకృష్ణ, రెనుకుంట కృష్ణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృష్ణజీవన్ బజాజ్, పి.సంజయ్ కుమార్, జి.కిషోర్ కుమార్ తదితరులు రక్తదానం చేసినవారిలో ఉన్నట్లు జిల్లా క్యాబినేట్ కార్యదర్శి నాగబండి రవీందర్ తెలిపారు. విజయ బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడంవల్ల జరిగే శారీరక మార్పులు ఫలితాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునే సేవా ప్రక్రియ నా జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈరోజు తన పుట్టిన రోజు సందర్భంగా జిల్లాలోనీ అనేక క్లబ్ లు జనగామ, పాలకుర్తి, తొర్రూరు, డోర్నకల్, వరంగల్, హన్మకొండ, ఘనపూర్, రఘునాథపల్లి, ములుగు, చర్యల, బచ్చాన్నపేట తదితర ప్రాంతాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన క్లబ్‌ల సారధులను గవర్నర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినేట్ కోశాధికారి అల్లాడి ప్రభాకర్ రావు, నాయకులు శ్రీరాం శ్రీనివాస్, జి. ప్రమోద్ కుమార్ గుప్తా, ఇ. ప్రతాప్ రెడ్డి, ఫజ్జురి గోపయ్య, వై. సంజీవరెడ్డి, డా. బాలాజీ, మహమ్మద్ గౌస్ మోహిఉద్దీన్, ఎల్. శంకర్ లింగం, రవి నాయక్, టి. క్రిష్ణారెడ్డి, గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ శ్రీసాయి, బచ్చన్నపేట క్లబ్‌లు కలిసి జిల్లా గవ ర్నర్ కన్నా పర్శరాములు పుట్టిన రోజు సందర్భంగా శ్రీనిధి ఫంక్షన్ హాల్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి ప్రతాప్ రెడ్డి పూర్వ రీజియన్ చైర్ పర్సన్, జిల్లా రాజేశ్వర్ జోనల్ చైర్ పర్సన్, వేముల బాలరాజు, మళ్ళవరం వెంకటేశ్వర్ రెడ్డి, ప్రెసిడెంట్‌లు తీగల సిద్ధి మల్లయ్య చార్టర్ ప్రెసిడెంట్, గురవీందర్ రెడ్డి సెక్రెటరీ, బొడకుంటి మల్లయ్య, మేకల రంగా రెడ్డి, లింగాలనర్శిరెడ్డి,జిల్లేల్ల సిద్దారెడ్డి అంబటి రాజయ్య,బండోజు ఆంజనేయులు, రవీందర్, జంపన్న, డాక్టర్ రఘు, నరోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు.

రఘునాథపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు, బాలింతలకు పండ్లు, బన్నులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందు లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీ తేజ, లయన్స్ క్లబ్‌అఫ్ రఘునాథ్‌పల్లి అధ్యక్షులు కూరెల్లి ఉపేందర్ గారు సెక్రటరీ శంకర్ రెడ్డి, లయన్ నాయకులు సామిశెట్టి.శంకరయ్య బచ్చు చిరంజీవి, బచ్చు శ్రీనివాస్, సోమేశ్వర్, వేద కుమార్ పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలో త్వరలో ప్రారంభంకానున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, డీపీఎం నళిని అన్నారు. సోమవారం చిట్యాల రైతు వేదికలో కొనసాగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశా కల్పించేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సహకారం ప్రత్యేక చొరవ చూపుతున్నాడని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి 90 శాతం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల మహిళా సంఘాల సభ్యులకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. త్వరలో మంత్రి ఎర్రబెల్లి చేతుల మీదుగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. శిక్షణ కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో ఈపీఎం నరేంద్ర కుమార్, ఏఈఓ మానస, కార్యదర్శి రాజు, పార్టీ అధ్యక్షుడు కొల్లూరి రమేష్, సీసీలుసుధాకర్, రాయిపెల్లిమమత, తోటస్వాతి, దాసరి రోజా పాల్గొన్నారు.

ఈదునూరి రమేష్‌కు ఎమ్మెల్యే సన్మానం



నవతెలంగాణ-నెక్కొండ

నర్సంపేట పట్టణ కేంద్రంలో జేబిఎస్ఎస్‌పిఎస్ డివిజన్ కన్వీనర్ కల్లేపెల్లి సురేష్ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సమాజ సేవకుడు ఈదునూరి రమేష్ ఢిల్లీ తక్షశిలలో జాతీయ ఉత్తమ సమాజ సేవకుడి అవార్డు పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సత్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై రమేష్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రమేష్ తన విద్యార్థి దశ నుండి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతు నేటి సమాజంలోని యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు. నేటికాలంలో ఆపదలో ప్రాణాపాయ స్థితిలోఉన్న వారికోసం రక్తదానం చేస్తూ ఇతరులతో చేయిస్తూ ఎంతో మంది ప్రాణాలు కాపాడటంతో పాటు సమాజంలో అలుపెరగని మరెన్నో సేవలు అందిస్తున్న వ్యక్తి అన్నారు. ఇలాంటి నిస్వార్థ సేవకులకు నా అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని నా వంతు తోడ్పాటు అన్ని విధాలుగా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిషెట్టి ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, ఎన్‌జిఓ ప్రతినిధులు కోట డేవిడ్, ఎర్ర శ్రీకాంత్, కల్లెపు శోభారాణి, బిఆర్ఎస్ నాయకులు బైరి మురళి, తడుగుల విజయ్, తాళ్లపల్లి సునీల్, మైసి శోభన్‌బాబు, అరేపల్లి బాబు, మంద శ్రీను, వనం యాకంతం, నర్మేట యాదగిరి, గోర్కటి రాజ్ కుమార్, మందఅనిల్, నెలమారి నాగరాజు, తడుగుల జనార్ధన్, ఇస్రం కుమార్, కొమ్ము వినయ్, మదారపు శ్రీనివాస్, అంగోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వేలేరు

పీఆర్టీయూ టీఎస్ వేలేరు మండల అధ్యక్షులు వి.రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.తిరుపతి ఆధ్వర్యంలో పిఆర్టియు టిఎస్-2023 క్యాలెండర్‌ను జెడ్పీ హెచ్ఎస్ వేలేరులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఎన్ఓ బి మహేష్ నాయక్, ఇన్చార్జి హెచ్ఎం వి శ్రీనివాస్, ఎంపీపీఎస్ వేలేరు హెచ్ఎం బి.లీలాబాయి, సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలని టీఎం కేఎంకేఎస్ జిల్లా ప్రథమ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ అన్నారు. సోమవారం కుమార్ పల్లి చేపల మార్కెట్ కమిటీ అధ్యక్షులు కోమల ఆధ్వర్యంలో జగిరిన సమావేశంలో జిల్లా సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం-అభివద్ధికై 2023 సంవత్సరం బడ్జెట్లో రూ.5 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి, ప్రతీ మత్స్య సోసైటికి రూ.10 లక్షల ఉచిత రుణాలు ఇవ్వాలని, 50 ఏళ్లు నిండిన మత్స్యకారులకు రూ.5వేలపెన్షన్ ఇవ్వాలని, చెరువులు కుంటలను కబ్జాలు, కాలుష్యం నుండి రక్షించాలని, శాటిలైట్ ద్వారా సర్వే చేయించి హద్దురాళ్లుఏర్పాటు చేసి భూకబ్జాదారుల నుండి రక్షించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో కార్పొరేషన్ డివిజన్ లలో అధునాతనమైన చేపల మార్కెట్ల నిర్మించాలి. వరంగల్ మహానగరంలో 10 ఎకరాల స్థలం కేటాయించి రూ. 50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడి న హెూల్‌సేల్ చేపల మార్కెట్ను నిర్మించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల విజేందర్, నీల మల్లయ్య, కుమారక్క,వెంగళ సమ్మక్క, సమ్మక్క, సురేందర్, స్వామి, చంద్రగిరి అనితాదేవి, మిట్టపల్లి ఉపేంద్ర, లాడే విజయ, పిట్టల సక్కమ్మ, ఊదర సాంబలక్ష్మి, పులి మాధవి, ఉడుతలా సరోజన, ఇప్ప సుధీర్, ఇప్ప వరమ్మ బోయిణీ సమితి, దాసరి మంజుల, రేగులపుష్పక్క, మట్టపల్లి శోభా, సాల్వాయి సాంబలక్ష్మీ,కొండాహైమ, వడ్డేపల్లి లక్ష్మి, మట్టపల్లి సరోజన, మట్టపల్లి లక్ష్మి, మట్టపల్లి శోభా తదితరులు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో సోమవారం త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఖాళీగా వున్న వార్డెన్ కమ్ కేర్ టేకర్,హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు తాత్కాలిక పద్ధతిలో నియామకం కోసం తహశీల్దార్ కోమి అజ్మీరా, ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్,మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.సత్యనారాయణ రావు (త్రీ మెన్) కమిటీ ఆధ్వర్యంలో అభ్యర్థుల నుండి తీసుకున్న దరఖాస్తులను ఇంటర్వ్యూ ద్వారా పరిశీలించారు.త్వరలోనే పోస్టులను భర్తీ చేయనున్నట్లు వారు తెలిపారు.

అవార్డు గ్రహీతకు అభినందనలు



నవతెలంగాణ-మట్టెవాడ

గ్లోబల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మేడిదకాల్ స్టూడెంట్ అమెరికన్ అసోసియేషన్ అఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ హెల్త్‌కేర్‌పై నిర్వహించిన సెమి నార్‌లోఅవార్డు అందుకున్న కాకతీయ వైద్య కళాశాల ఎంబీబీఎస్ విద్యార్థి కూచన సాయి కిరణ్‌ను కాళోజి నారా యణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ బి.కరుణాకర్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రవీణ్ కుమార్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి ఎక్సలెన్స్ ఇన్ ఎవడెమిక్ అవార్డు దేశ స్థాయిలో వచ్చిన ఇద్దరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సాయికిరణ్ ఉండడం గొప్ప విషయమని వైద్యవిద్యలో మరింత ప్రగతి సాధించాలన్నారు. దేవులపల్లి ట్రస్ట్ నుండి రూ.10116లు సాయికిరణ్‌కి రిజిస్ట్రార్ అందించారు. మునుముందు ఆర్థిక సహాయానికి ట్రస్ట్ సిద్ధంగా వుంటుందని రిజిస్ట్రార్ తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



నవతెలంగాణ-శాయంపేట

క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని స్థానిక సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలోని వాలీబాల్ క్రీడాకారులకు సోమవారం సర్పంచ్ ప్రసాద్ వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో ప్రయాణిస్తూ, క్రీడలలో ఉత్సాహంగా పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ



నడికుడ : మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఫోటోతో ఉన్న 2023కు సంబంధించిన క్యాలెండర్‌ను చర్లపల్లి ఎంపీపీఎస్ హెచ్ఎం అచ్చ సుదర్శన్ తయారు చేయించారు. ఈ క్యాలెండర్ను సోమవారం పాఠశాలలో చర్లపల్లి సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, మోడెం సుకన్య, బాబురావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఏబీబర్ధన్ ఆశయ సాధనకు చైతన్యం చేయాలి

సీపీఐ మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య





నవతెలంగాణ-హనుమకొండ

అంతరాలులేని సమాజ స్థాపన కోసం జీవితాంతం కృషి చేసిన క్రమశిక్షణ గల మహా మేధావి ఏబీ బర్ధన్ బర్ధర్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రజలను చైతన్యం చేయాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య అన్నారు. సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబీ.బర్ధన్ 6వ వర్ధంతి కార్యక్రమాన్ని హనుమకొండ సీపీఐ జిల్లా కార్యాలయం బాలసముద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ముఖ్యఅతిథిగా పోతరాజు సారయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి దేశ రాజకీయాలను అవగాహన పెంచుకుని, సమాజంలో జరుగుతున్న అవినీతి, బానిసత్వం, వెట్టిచాకిరిపై పోరాడారని అన్నారు. దోపిడి రహిత సమాజం కావాలని, విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకొని తాను చనిపోయే వరకు అంకితభావంతోనే దేశ రాజకీయాల్లో తనదైనా ముద్ర వేసుకున్నారని అన్నారు.సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక పదవులను సమర్థవంతంగా నడిపిన మహెూన్నతమైన వ్యక్తి బర్ధన్ అన్నారు. దేశంలో కుల, మత రహిత సమాజం రావాలని విద్య, వైద్యం, కూడు, నీడ, ఉపాధి అవకాశాలు ఉండాలని, కార్మికుల శ్రేయస్సును కూడా కోరుకున్న నాయకుడు బర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కే.బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు పల్లేరు వీరస్వామి, రాస మల్ల దీన, కొట్టేపాక రవి, మాలోత్ శంకర్, నిధి, బొట్ల ప్రభాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి శతజయంతి వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్ పిలుపునిచ్చారు . దామెర మండల సెంటర్లో పార్టీ ఆఫీసు స్థలంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పరికరాల భూమయ్య జెండా ఆవిష్కరణ చేశారు .అనంతరం జనవరి 9న హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బి.ఎన్.రెడ్డి శతజయంతి వార్షికోత్సవాల పోస్టర్లను పార్టీ జిల్లా నాయకులు దామర గ్రామ ప్రజల ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది .అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వ్యక్తి అన్నారు. ఆయనను తెలంగాణ కాస్ట్రోగా పిలుచుకుంటారన్నారు. ఆరంభం నుండి అంతం వరకు ఆయుధాన్ని చేతబట్టి సాయుధ పోరు నడిపిన అలుపెరుగని ధైర్యశాలి బీఎన్ రెడ్డి అన్నారు . ఈ కార్యక్రమంలో వామపక్ష సామా జిక పార్టీల నాయకులతోపాటు మేధావులు, కవులు, రచయితలు, కళాకారులు పాల్గొంటారని ఈ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, పరికరాల భూమయ్య .జిల్లా నాయకులు చీపురు ఓదయ్య, అక్బర్, లక్ష్మీ కాంతారావు, బండారి చిరంజీవి, గోపాల్, మహేందర్ పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఎంసీపీఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యుడు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి శతజయంతి వారోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యుడు దామ సాంబయ్య పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సోమవారం భీమిరెడ్డి నరసింహారెడ్డి శతజయంతి వారోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జనవరి 9న ఉదయం నుండి సాయంత్రం వరకు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి రాజకీయ సామాజిక అంశాలపై భీమిరెడ్డి నరసింహారెడ్డి ప్రభావం అనే అంశంపై జరిగే శతజయంతి వారోత్సవ సభలను జయప్రదం చేయాలని, ఈ సమావేశానికి ప్రముఖ వామపక్ష సామాజిక రాజకీయ నాయకులతో పాటు మేధావులు రచయితలు కవులు కళాకారులు అభిమానులు అనుచరులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఈ సభలో విద్యార్థులు యువకులు కార్మికులు రైతులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు మండల సహాయ కార్యదర్శి మార్తా నాగరాజు, ఏఐకేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ బొల్ల సుదర్శన్, ఏఐఎఫ్డిడబ్ల్యు మహిళా సంఘం మండల కార్యదర్శి మార్త సుధా, బొల్ల రాజు, రాములు, పోడేటి వీరయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి ఎక్కడ జరిగిందో నిరూపించాలి : మొలుగూరి



నవతెలంగాణ-పరకాల

పరకాల అభివృద్ధిఎక్కడ జరిగిందో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిరూపించాలని మాజీ ఎమ్మెల్యే, రా ష్ట్ర బీజేపీ నాయకులు మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం పట్టణంలోనిబీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి ఎక్కడ జరిగిందో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిరూపించుకోవాలని, లేనియెడల తన పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు . ఎనిమిదేళ్ల పాలనలో అభివృద్ధి ఎక్కడజరగలేదన్నారు. స్వలాభం కోసమే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రాజకీయం చేస్తూ కాంట్రాక్టర్ల పేరుతో వ్యాపారం చేస్తున్నాడన్నారు. పరకాలలో ఆర్టీసీకి 150 బస్సులు ఉండగా నేడు 50 బస్సులకు పరిమితం కావడం అంటే అభివృద్ధి చెందడం అని అన్నారు. చలివాగు ప్రాజెక్టుపై కనీస అవగాహన లేని ఎమ్మెల్యే ధర్మారెడ్డి పరకాల అభివృద్ధి ఎట్లా చేస్తాడని ప్రశ్నించాడు. నేను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలోనే నూతన మున్సిపాలిటీ నిధులు తీసుకువచ్చానని నేటికీ మున్సిపాలిటీ పూర్తి చేయకపోవడం అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. పరకాల అభివృద్ధి అంటే కేవలం ప్రధాన రోడ్లు కాదు పరకాల లోని ప్రతి మండలం, ప్రతి గ్రామం, పట్టణంలోని ప్రతి వీధి అభివృద్ధి చెందాలని అన్నారు.

పరకాల నియోజకవర్గానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హయాంలో ఏ ఒక్క పరిశ్రమమైన తీసుకొచ్చాడా అని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించకపోవడం చాలా దారుణమని అన్నారు. 100 పడకల ఆసుపత్రి ఎప్పుడు పూర్తవుతుందో చెప్పాలని, దామరచెరువు మినీ ట్యాంక్ నిర్మాణం ఇంకెన్ని సంవత్సరాలు పూర్తి చేయడానికి కాలం పడుతుందో ప్రశ్నించారు .పరకాలను తన నియంత పాలన పోకడలతో తన అనుచర వర్గంతో పరకాలను భూదంద మాఫియాగా చేస్తూ పరకాలను సర్వనాశనం చేస్తున్నారని అన్నారు.

ఇప్పటికైనా ఎమ్మెల్యే విధానాన్ని మార్చుకొని అభివద్ధికి సహకరించి పరకాలను అభివద్ధి చేయకపోతే బిజెపి పార్టీ పక్షాన రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలోపట్టణ అధ్యక్షులు మార్త బి క్షపతి, నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గురుప్రసాద్, మేఘనాథ్, ఆర్పి జయంతి లాల్, ఎర్రం రామన్న, నిరంజన్,రవీందర్రావు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో వాసవిక్లబ్



నవతెలంగాణ-మట్టెవాడ

సామాజిక సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్ వరంగల్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు తమ కార్యవర్గం కృషిచేస్తుందని క్లబ్ నూతన అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.వెంకటనారాయణ అన్నారు. వరంగల్ నగరంలోని పిన్న వారి వీధి వాసవి భవన్ లో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రవ్వ గీత ఆధ్వర్యంలో క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. గిర్మాజిపేట ప్రభుత్వ పాఠశాలలో టా యిలెట్ నిర్మాణానికి రూ.60వేలు విరాళం ప్రకటించ డంతోపాటు, పలువురు పేద మహిళలకు చీరలు, వి ద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేశారు. సేవా కార్యక్రమాలకోసం సభ్యులు రూ.3 లక్షల విరాళాలను ప్రకటించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉ ద్దేశించి ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ పేరు ప్రతిష్టాలను మరింత ఇనుమడింప చేసేలా సభ్యుల సహకా రంతో కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ముఖ్య అతిథి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్య కమ్యూనిటీతో పాటుగా పేద వర్గాల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ఈ ఏడాది వాసవి క్లబ్ విజయం థీమ్‌తో కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షుడు గుండా ప్రకాష్‌రావు, పోకల చందర్, వాసవి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కురువెల్ల రాజగోపాల్, వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ డాక్టర్ వల్లాల పథ్వీరాజ్, వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రెటరీ పబ్బతి సునీత, శ్రీరామ్ శైలజ, గంప సాంబమూర్తి, జోనల్ చైర్మన్ పుల్లూరు కిషోర్ పాల్గొన్నారు.

నిరుపేదల సేవలో లయన్స్ పాత్ర కీలకం

లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ గంగారపు రజనీకాంత్



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిరుపేదలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ పాత్ర కీలకమని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ గంగారపు రజనీకాంత్ అన్నారు. మండలంలోని చింతగట్టు క్యాంపు కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మంది విద్యార్థినీలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న నిరుపేదలు చదువులో ఉన్నతంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్యాంసుందర్, కోశాధికారి కృపాకర్, చెన్నూరు శ్రీనివాస్, సభ్యులు తోట సంపత్, చిలగాని మోహన్, సాంబయ్య, భీష్మనాదం, సులోచన, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు కేతిరి దామోదర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఆవరణలో ఎంఈఓ రాంకిషన్‌రాజ్ చేతుల మీద నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఎఫ్ఎల్ఎన్ పేరుతో చేపట్టిన కార్యక్రమం ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి రాజిరెడ్డి, ఎంఓఎంబీ నోడల్ అధికారి కుమార్, రాష్ట్ర బాధ్యులు ఎం.సదానందం, మధుసూదన్‌రెడ్డి, సంధ్యశ్రీ, సుధాకర్‌రావు, విజయపాల్‌రెడ్డి, రాజేందర్, ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, విష్ణుమూర్తి, నవీన్, నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శివ సాయి పరపతి సంఘం అధ్యక్షులుగా సుమన్



నవతెలంగాణ-శాయంపేట

శివసాయి పరపతి సంఘం అధ్యక్షులుగా మార్త సుమన్ ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి తెలిపారు. శాయంపేట గ్రామం లోని మార్కండేయ ట్రస్ట్ భవనంలో సోమవారం ఎన్నికలను నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా కందగట్ల సం తోష్ ప్రధాన కార్యదర్శిగా వనం దేవ రాజ్, కోశాధికారిగా సామల రఘు, కార్యవర్గ సభ్యులుగా చిందంగణేష్ ప్రభాకర్, టి. తిలక్‌బాబు, బాసాని జనార్ధన్ సలహా కమిటీ సభ్యులుగా మంత్రి వెంకటేశ్వర్లు, బాసాని సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, దిడ్డి ప్రభాకర్ లను ఎన్నుకున్నట్లు సర్పంచ్ రవి తెలిపారు. పరపతి సంఘం అభివద్ధికి తన వంతు కషి చేస్తానని, సంఘ సభ్యుల సహకారం ఉండాలని అధ్యక్షుడు సుమన్ కోరారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీ కాంతరావు అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలఇండోర్ స్టేడియంలో అంతర్జాతీయ యోనెక్స్ బ్యాడ్మింటన్ కోర్టు మ్యాట్‌లను ఆయయన ప్రారంభించి మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం చదువు పట్లనే దృష్టి సారించకుండా క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. మానసిక ఒత్తిడి నుంచి అదిగమించే విధంగా కళాశాల ఇండోర్ స్టేడియంలో రూ.6లక్షల వ్యయంతో ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ బ్రాండ్ కలిగిన సింథటిక్ యోనెక్స్ మ్యాట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అశోక్‌రెడ్డి, కళాశాల కోశాధికారి పి. నారాయణరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్, పి.రమేష్ రెడ్డి, ఫిసజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ యం.శ్రీనివాస్ రెడ్డి, పీఆర్‌ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, డీన్లు, హెడ్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

ఫ్లెక్సీలు చింపుకొనే చిల్లర రాజకీయాలు మానుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఫ్లెక్సీలు చింపుకొనే చిల్లర రాజకీయాలు కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను అధికరా పార్టీ కార్యకర్తలు చింపారనె ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదని, అదే పార్టీకి చెందిన కార్యకర్తలచే చింపేసుకొనడం సీసీ పుటేజీలో వెల్లడైందని తెలిపారు. దొంగే దొంగన్నట్టు ఉందని విమర్శించారు. కాంగ్రెస్ చిల్లర రాజకీయాలను ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాయరాకుల సారంగం, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, వేల్పుగొండ రాజు, రావుల సతీష్ ,పెండ్యాల యాదగిరి, తిరుపతిరెడ్డి, చుక్కఅనిల్, మండల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఐని కలిసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా ఏర్పడి చేసిన ఎనుమాముల పోలీస్ స్టేషన్ సీఐ వడ్డే చేరాలు, ఎస్సై రాజన్‌బాబులను సోమవారం 14 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు వారికి పూల బోకే అందించి, నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సిఐ వారిని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు ఎల్లంశెట్టి వీరస్వామి, సోషల్ మీడియా డివిజన్ కన్వీనర్ సూచన బిక్షపతి, సీనియర్ నాయకులు కొమ్ము ఎర్రప్ప, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పిట్ట సరస్వతి, డివిజన్ కార్యదర్శి సుర కుమార్, ఇంగ్లీ రాజేశ్వర్ రావు, బెల్ల మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం : ఈగ మల్లేశం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని రంగనాయకుల, కాశీ విశ్వేశ్వర ఆలయాల అభివృద్ధిలో తాను ముందు వరుసలో నిలిచి సహకరిస్తానని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ మాజీ అధ్యక్షుడు ఈగ మల్లేశం అన్నారు. సోమవారం కాశిబుగ్గలోని శ్రీరంగ నాయకుల, కాశీ విశ్వేశ్వర ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కష్ణమాచార్యులు మల్లేశంకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కొత్త సంవత్సరం సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కక్కే సారయ్య పాషికంటి రమేష్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, చిమ్మని గోపి, వీరస్వామి, అజయ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై స్టాల్స్ కొరకు వేలం

నవతెలంగాణ-కాజీపేట

చారిత్రక మెట్టుగుట్టపై దక్షిణ కాశీ హరిహర క్షేత్రంగా విరిజిల్లుతున్న మెట్టు రామలింగేశ్వర స్వామి, సీతారామచంద్రస్వామి ఆలయం నందు మహాశివరాత్రి పర్వదినా నిర్వహించే వేడుకల కొరకు ఏర్పాటు చేసే స్టాల్స్ లడ్డు, పులిహెూర, కొబ్బరికాయలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు, అభిషేక పంచామతాలు, వాహనాల పార్కింగ్, చెరుకు బండి నడుపుకొనుటకు 5వ తేదీన దేవస్థాన కార్యాలయంలో సీల్డ్‌టెండర్, బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వ హణాధికారి శేషుభారతి ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనలని కోరారు.

యాద్రాద్రిలో ఎమ్మెల్యే దంపతుల పూజలు



నవతెలంగాణ-పరకాల

యాదాద్రి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఎమ్మెల్యే చల్లధర్మ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయపూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆలయ అభివద్ధిపై స్థానిక ఆలయ నిర్వహణ అధికారులతో అడిగి తెలుసుకొని తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. యాదాద్రి ఆలయం రాష్ట్రంలో ప్రత్యేకతను చాటుకోవడంతో దర్శకుల సందడి మొదలైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రహమత్ నగర్ కు చెందిన రైల్వే జంక్షన్ రోడ్డు చిరు వ్యాపారస్తులు సంఘం సభ్యుడు రామ్ కిషోర్ ఉపాధ్యాయ సోమవారం గుండెపోటుతో అకాల మరణం చెందగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి,రాంకిషోర్ ఉపాధ్యాయ భౌతికకాయానికు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ప రామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అంకూస్, మేకల ఉపేందర్,రాజు,ఇప్పశ్రీకాంత్,డివిజన్ అధ్యక్షులు పాలడుగుల ఆంజనేయులు, షేక్ అజ్గర్, పోగుల సంతోష్, పాక భాస్కర్, ఆలీం, అఫ్జల్ పాల్గొన్నారు.

చిరు వ్యాపారస్తుల ఘన నివాళులు

రామ్ కిషోర్ ఉపాధ్యాయ మరణించడంతో కాజీపేట చౌరస్తాలోని చిరు వ్యాపారుస్తుడు రామ్‌కిషోర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ అధ్యక్షులు సర్వర్, చిరువ్యాపారులు అధ్యక్షులు గులాం రసూల్, షైక్ మహిమూద్ ,బరిగాలా వినయ్, మురళీనాథ్ ,తెరాస 63 డివిజన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పిట్టల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం

పర్వతగిరి : మండలం లోని చింతనెక్కొండలో సోమవారం మున్నూరు కాపు సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా కోల రాములు, అధ్యక్షుడుగా కోల నారాయణ,ఉపాధ్యక్షుడుగా బోనాల సాంబయ్య,ప్రధాన కార్యదర్శిగా కోల కుమారస్వామి,కోశాధికారిగా పసునూటి రాజు,ముఖ్య సలహాదారులు గా కోల ఉప్పలయ్య,కోల చంద్రయ్య,గై కుమారస్వామి, ఆడిట్ కమిటీ సభ్యులుగా బత్తిని దేవేందర్,కోల మల్లయ్య(కిరాణం), బొల్లం రవిలు ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యతతో కషి చేస్తానని చెప్పారు.

వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కాజీపేట

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కాజీపేట పరిధిలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కాజీపేట జూబ్లీ మార్కెట్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగినాయి. ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకి ఉత్సవమూర్తికి పంచామృతాలతో అభిషేకము, అలంకరణ అలంకార ద్వారా దర్శనము జరిగాయి. మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుటుంబ సమేతంగా దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్, రాష్ట్ర బ్రాహ్మణసేవాసంఘ సమాఖ్య అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, కాంగ్రెస్ నాయకులు సందేల విజయ్ కుమార్, దేవాలయ కమిటీ, సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన చారిత్రక మెట్టుగుట్ట మెట్టు రామలింగేశ్వర స్వామి, సీతా రామచంద్ర స్వామి దేవస్థానములో వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీతారామచంద్ర స్వామిని ఉత్తర ద్వారం గుండా భక్తులకి దర్శనం కల్పించారు.మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి ప్రాతఃకాల రుద్రాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి, చైర్మన్ దువ్వ నవీన్, అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, రాగిచేడు అభిలాష్ శర్మ పారుపల్లి సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు నార్లగిరి కుమారస్వామి, చింతకుంట్ల భూపాల్ రెడ్డి, బుర్ర సంధ్యారాణి, ఒర్సు రాజు, పెద్ది ప్రభాకర్, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. 7పట్టణంలోని చెన్నకేశవ, శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయాల్లో సోమవారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆలయాల పూజార్ల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయఅర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు .ఈ కార్యక్రమంలో 14వ వార్డుకౌన్సిలర్ మార్క ఉమాదేవిరఘుపతిగౌడ్ పాల్గొన్నారు.

మట్టెవాడ : వైకుంఠ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం బట్టల బజార్‌లోని బాల నగర వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుండి రాత్రి వరకు లక్షల్లో జనం స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా ద్వారా స్వామి వారి సేవలను భక్తులు దర్శనం చేసుకొని తరించారు. ఉదయం సుప్రభాత సేవ తో ప్రారంభమైన పూజలు, అర్చనలు, అష్టోత్తరాలు, విష్ణు సహస్రనామాలు, విశేష సేవలతో అర్చకులు పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించు కున్నవారిలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వరంగల్ ఏసీపీ గిరికుమార్, వివిధ పార్టీ నాయకులు, వ్యాపారస్తులు ఉన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా క్యూలైన్లు బందోబస్తు ఏర్పాట్లను పోలీసుల సహకారం తో, లడ్డు ప్రసాద వితరణను రాజు ఫీ స్వీట్ హౌజ్ అధినేత వనమా సురేష్, కొండూరు జ్ఞానేశ్వర్ దంపతులు సహకారంతో, అందించినట్లు ఈఓ ఎలపాటి రత్నాకర్ రెడ్డి తెలిపారు.

శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం భక్తులకు ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ పురోహితులు తాటి రమేష్, రంగు యాదగిరి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఉత్తర ద్వారా దర్శన ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ముక్కోటి ఏకాదశి పర్వదిన విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో వైష్ణవ మందిరాలలో ముక్కోటి ఏకాదశి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా దేవేందర్

నవతెలంగాణ-నడికూడ

కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా బుర్ర దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా మలహల్ రావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో గద్దనెక్కడం ఖా యమని తెలంగాణలో కేసీఆర్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి కృషి చేస్తామన్నారు. ఈ ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు దర్శుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీలకు నేటికీ అమలుకాని సంపూర్ణ స్వాతంత్ర్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

బీసీ రాజ్యాధికార సమితి బీసీ రాజ్యాధికార సాధన సమితి అధ్యయన, పరిశోధన, నాయకత్వ శిక్షణ కేంద్రం సోమవారం హనుమకొండ జిల్లాలోని ఎర్రగట్టుగుట్ట వద్ద ప్రముఖ బీసీ నాయకుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా బీసీలకు ఈ దేశంలో సమాన నిష్పత్తిలో అవకాశాలు అందక అన్ని రంగాల్లో సమానత్వం నేటికీ సాధ్యంకాక అణగదొక్క బడుతున్నారని పలువు రు ప్రముఖ బీసీ నాయకులు అభిప్రాయపడ్డారు.. స్వాతం త్ర్యం వచ్చిన తర్వాత ఈ దేశంలో బీసీలే పెద్ద ఎత్తున నష్టపో యారని దాసుసురేశ్ పేర్కొన్నారు. బీసీలకు జరిగినన‌ష్టాన్ని పూడ్చడానికి బీసీల సాంస్కృతిక చరిత్ర అధ్యయన, పరిశోధన రాజకీయ శిక్షణను నిరంతరం కొనసాగించడానికి బీసీ శక్తి కేంద్రాన్ని ఓరుగల్లులో ఏర్పాటు చేశామన్నారు. బలమైన క్యా డర్‌ను నిర్మించుకుని తద్వారా రాబోయే ఎన్నికల్లో అన్ని రాజ కీయ పార్టీలకు గట్టిపోటీని ఇచ్చే విధంగా, బీసీ ఓట్లపై అన్ని రాజకీయ పార్టీలకు అనివార్యతను ఏర్పాటు చేసే విధంగా తమ కార్యాచరణను రూపొందించ నున్నామన్నా రు. తెలం గాణ ప్రభుత్వం ఇటీవల ఒక బీసీ మంత్రిని భర్తరఫ్ చేసినా ఇప్పటివరకు ఆ ఖాళీని మరో బీసీ తో పూరించక పోవడం , గ్రామపంచాయతీ, లోకల్ బాడీ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుండి 21 శాతానికి కుదింపు, బీసీ కార్పొరేషన్ , ఫెడరేషన్ లలో బీసీ ల నాయకత్వాన్ని గడచిన ఎనిమిదేళ్లుగా నిర్వీర్యం చేయడాన్ని బీసీలుతీవ్రంగా పరిగణించాలని కన్వీనర్ దాసు సురేశ్ పేర్కొన్నారు.



ఈ కార్యక్ర మం లో బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక సభ్యులు వీజీఆర్ నారగోని , ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ,దొంత ఆనందం ,ప్రొఫెసర్ మురళి మనోహర్, డాక్టర్ పరికిపండ్ల అశోక్, డాక్టర్ కూరపాటిరమేష్, సాయిని నరేందర్, మేరుగు బాబుయాదవ్, ఓబీసీ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓంకార్ ,చాపర్తి కుమార్ గాడ్గే, చందా మల్లయ్య , డాక్టర్ మధు చందర్,తలకొక్కుల శ్రీశైలం ,మానవ హక్కుల నాయకురాళ్లు కవిత ,ఈసంపల్లి బేబీ తదితరులు పాల్గొన్నారు.

టీజీఓ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ గెజి టెడ్ ఆఫీసర్స్ అసోసియే షన్, హను మకొండ జిల్లా సభ్యులు ,అ సోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గెజిటెడ్ అధికా రుల సహకారంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందజేస్తున్నామని, జిల్లా అభివృద్ధి దిశలో పనిచేయుటకు ఉద్యోగులు, అధికారులు కృషి చేయాలని తెలిపా రు. ఈ కార్య క్రమానికి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ వాసు చంద్ర, జిల్లా అధ్యక్షులు ఎ న్నమనేని జగన్‌మోహన్‌రావు, వరం గల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్ టీజీఓ జిల్లా అధికారుల విభాగం అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, కార్యదర్శి మేన శ్రీను, హరి ప్రసాద్, తహసీల్దా ర్ రాజ్‌కుమార్, సురేష్ కుమార్, అన్వర్ హుస్సేన్, మాధవ రెడ్డి, శేషు, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రాజేష్ కుమార్ లు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల ఉక్కు పాదంతో ప్రభుత్వాన్ని నడపలేరు : కాంగ్రెస్





నవతెలంగాణ-హసన్‌పర్తి

పోలీసుల ఉక్కు పాదంతో ప్రభుత్వాన్ని నడపలేరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గ్రామ పంచాయతీలకు నిధులు రాక సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద చేపట్టే ధర్నా కార్యక్రమానికి వెళుతున్న కాంగ్రెస్ నాయకులను సోమవారం హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముందస్తు అరెస్టులనుద్దేశించి ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఆ పార్టీకి తగిన మూల్యం తప్పదన్నారు. ఈ సందర్భంగా పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో హన్మకొండ బ్లాక్ అధ్యక్షులు తాగేళ్లపెల్లి తిరుపతి, 66.డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎల్‌ఐసి వెంకన్న, మాజీ దేవస్థానం చైర్మన్ జున్ను రవీందర్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఆరేళ్ల వెంకటస్వామి, యూత్ అధ్యక్షులు తాళ్ల మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడా బాబు, గొర్రె కిరణ్, కోడెల్ల మురళి, జున్ను రమేష్, బెలుగుల సురేష్, భయ్యా కిషోర్, పల్లపు అంకిమ రావు, మేకల సతీష్, తదితరులున్నారు.

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయిస్తుందని, అరెస్టుల తో ఉద్యమాలను ఆపలేరని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చింతల భాస్కర్, మారపల్లి కట్టయ్య రాజు ప్రభుత్వాన్ని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి పోలీసులతో కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ప్రభుత్వం నిరంకుశ వైఖరితో కొంతమంది పోలీసులను వాడుకుంటూ ఏకారణం లేకుండా గత మూడు రోజులుగా దశలవారీగా అక్రమంగా అరెస్టు చేస్తూ ఇబ్బందులపాలు చేస్తోంది. నేడు తిరిగి మళ్లీ ప్రివెంటివ్ అరెస్ట్ అయిన హనుమకొండ ఎస్సీ విభాగం అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థకు పని లేనట్టు పెండింగ్ కేసులే లేనట్టు, మొత్తం పోలీసు వ్యవస్థనే తప్పుడు త్రోవలో నడిపిస్తున్న ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ పోరాడే విపక్షమైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఎందుకు ఈ విధంగా ఇబ్బంది పెడుతోంది అని వాపోయారు. పోలీసు వ్యవస్థను సక్రమంగా నడపగలరని ఈ విధంగా అకారణ అరెస్టులతో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దని కోరారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు బొంతసారంగం తదితరులు ఉన్నారు.





పర్వతగిరి : రాష్ట్ర ప్రభుత్వంతీరును ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకులను అక్రమంగాఅరెస్ట్ చేయడం శోచనీయమని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపా ధ్యక్షుడు కంది కట్ల అనిల్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ టీకాంగ్రెస్ పిలుపు మేరకు ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నాకు వెళ్లకుండా పర్వతగిరి యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారని, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల ప్రమోద్, మండల అధ్యక్షులు ఉడుతల కష్ణను హౌస్ పోలీసులు అరెస్టు చేశారని ఇది సరికాదన్నారు.

వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే

నవతెలంగాణ-పరకాల

వచ్చే సాధారణ ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రేవంత్ రెడ్డి ఆదేశం సారం పరకాల నియోజక వర్గం ఇంచార్జ్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పర కాల, నడి కూడా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవు లను కార్తికేయ రైస్ మిల్లులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి ఇను గాల వెంకటరామిరెడ్డి జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశం సారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులను మండలాల వారిగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు .పరకాల మండల అధ్యక్షునిగా కటుకూరి దేవేందర్ రెడ్డి ,నడి కూడా మండల అధ్యక్షులుగా బుర్ర దేవేందర్ గౌడ్ లను ఎన్నుకోగా పార్టీ సమన్వయ నాయకులుగా దుబాసు వెంకటస్వామి, నలుబాల కిష్టయ్య ,మంద రాంచందర్ లను ఎన్నుకున్నారు . అనంతరం మండల అధ్యక్షులుగా ఎన్నికైన కటుకూరి దేవేందర్ రెడ్డి ,బుర్ర దేవేందర్ గౌడ్ మా ట్లా డుతూ పార్టీ ఆ దే శా ను సా రం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు సైనికుల పోరాడు తామని, కార్యకర్తలతో అం డగా ఉండి పార్టీ బలోపేతానికి కషి చేయడం తో పాటు వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేలా తోడ్పాటు అందిస్తామని అన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి టపాసులు కాల్చారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్






నవతెలంగాణ-జఫర్‌గడ్

రాష్ట్రంలోని సర్పంచ్‌ల సమస్యలపై ధర్నాచౌక్ వద్ద టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తలపెట్టిన కాంగ్రెస్ ఆందోళనకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఆయా మండల, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను సోమవారం ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో జఫర్‌గడ్ గ్రామపంచాయతీ సర్పంచిని బల్లెపు వెంకట నరసింహారావు హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చేర్మెన్ అన్నెబోయిన బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని స్థానిక సంస్థలు గ్రామపంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాటికాయల రాజేందర్, ఉప సర్పంచ్ నంచర్ల యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు మామిడి శ్రీనయ పాల్గొన్నారు.

నెల్లికుదురు : కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడెల్ల యాదవ రెడ్డి ఆ పార్టీ మండల అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్, మండల అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మౌనేందర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అరెస్టు అయిన వారిలో వారిలో మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి మండల అధికార ప్రతినిధి మౌనేందర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సలగు పూర్ణచందర్ ఓబీసీ మండల అధ్యక్షుడు వరిపల్లి పూర్ణచందర్ పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్ సట్ల యాకయ్య గుగులోతు రమేష్ నాయక్, సతీష్, పులి శ్రీను, కొమురెల్లి ఉన్నారు

గూడూరు/కొత్తగూడ : ధర్నాకు వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మండల నాయకులు బుడిగ సతీష్, బీరం శ్రీపాల్ రెడ్డి, రాస మల్ల యాకయ్య, మండల మల్లేష్, సయ్యద్, రాములు, కృష్ణ తదితరులు ఉన్నారు.

కొత్తగూడలో...

అధికారం ఉన్నదని అరెస్టులతో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాటాలను ఆపలేరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులో చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్,మండల పార్టీ నాయకులు వీరన్న వెంకటేశ్వర్లు, రాజం సారంగం, వెలదండి వేణు ఉన్నారు.

చిన్నగూడూరు : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాదులో మహా ధర్నా, నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా కాంగ్రెస్ శ్రేణులను ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వద్లకొండ ఆదం, పట్ల కిరణ్, వాసం సుధాకర్, యూత్ మండల అధ్యక్షులు దుండి వెంకన్న, గంగాధరి ఉప్పలయ్య, బానోత్ రవి కుమార్, దాసరి శ్రీనివాస్ ఉన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండలంలో కాంగ్రెస్ నాయకులను కస్టడీలోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టిపిసిసి సభ్యులు దసురు నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ధనసరి సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, బండారు దయాకర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు, నోముల నాగేశ్వరరావు, అడపరమేష్, తిరుగుడు విరస్వామి, యాకయ్య ఉన్నారు

ఐనవోలు : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య మాట్లాడుతూ సర్పంచుల నిధుల విడుదల, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం పై టీపీసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఇచ్చిన పిలుపు మేరకు ఇందిరా పార్కు వద్ద జరగాల్సిన ధర్నాకు ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని, అంతే కాకుండా తెల్లవారు జాము నుంచి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డితో సహా ముఖ్య నాయకులను అందరిని గృహ నిర్బంధం చేసి అప్రజాస్వామికంగా, నియంతలాగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోగినేని సీతారామయ్య, నాయకులు లింగయ్య, గుగులోత్ రామకోటి, బండి యాదగిరి గౌడ్, లాకావత్ మహేష్, దారావత్ సురేష్, ఆకునూరి సూర్యనారాయణ, రామగిరి వెంకటేశ్వర్లు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

గార్ల : హైదరాబాదులో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హౌస్ అరెస్టును ఖండిస్తూ స్థానిక నెహ్రూ సెంటర్‌లో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసిలు మాళోత్ వెంకట్ లాల్, గుండె బోయిన నాగమణి, నాయకులు టి.కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, డి. రాము, వినోద తదితరులు ఉన్నారు.

మరిపెడ : మహా ధర్నా భగ్నం చేసేందుకు మరిపెడ మండల టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, మండల మైనారిటీ అధ్యక్షులు అజీజ్ ,గంగయ్య, కృష్ణ నాయక్, ఉపేందర్, ఉపేందర్ కుమార్, శ్రీను మరియు యువజన నాయకులు మహేష్, సాయి, రాజేష్‌లను అరెస్టు చేశారు.







గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలు అందజేసిన విజ్ఞప్తులను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలియజేశారు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యు అదనపు కలెక్టర్‌తో కలిసి విజ్ఞప్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల రవి ప్రభుత్వం ద్వారా దళిత బంధుకు ఎంపిక చేసి లబ్ధి చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. నెల్లికుదురు మండలం అబ్బాస్ గ్రామంకు చెందిన గొట్టిముక్కల రాంరెడ్డి తమ ఇండ్ల వెంబడి మురుగునీరు ప్రవహిస్తూ దుర్గంధంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని సమస్య పరిష్కారం చేసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. డోర్నకల్ మండలం కన్నెగుండ్ల వాసి వీరయ్య సర్వే నెం.136/11లో గల తన పేరు మీద గల భూమిని రికార్డులో నమోదు చేసి పాసుపుస్తకము ఇప్పించ గలరని విజ్ఞప్తి చేశారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి (82) దరఖాస్తులు వచ్చాయి. ఈ గ్రీవిన్స్ లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్ : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



సీఎం సహాయనిధితో నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర తొలిఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారుడు మోతె రాంచంద్రయ్య సీఎం ఆర్‌ఎఫ్ చెక్కును సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పరిధిలోనికి రాని, వైద్య చికిత్సలు చేయించుకున్న వారి ఇబ్బందులను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా నిలుస్తుందని అన్నారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా పేద ప్రజల ఇబ్బందులు దూరం అవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగు హరీష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-తొర్రూరు

మోటారుసైకిల్ పై రోడ్డు దాటుతున్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో వ్యక్తి అక్కడిక క్కడే మృతి చెందిన ఘటన సోమవారం స్థానికంగా చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక కూరగాయల మార్కెట్ సెంటర్‌లో మోటార్ సైకిల్ పై వస్తూ రోడ్డు దాటుతున్న క్రమంలో ఖమ్మం నుండి వరంగల్ వైపు వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో దానిపై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మతుడు దంతాలపల్లి మండలం రామరం గ్రామానికి చెందిన మర్తా సోమన్న (42) గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ముగ్గురుపై హత్యాయత్నం కేసు నమోదు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన భువనగిరి యాకస్వామి తన వ్యవసాయ బావి వద్ద గల కోళ్ల ఫారం వద్ద ఉండగా ఆదివారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన ముగ్గురు హత్యప్రయాత్నం చేశారని ఫిర్యాదు చేశారు. భువనగిరి యాకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రమేష్ నాయక్ తెలిపారు. వారిలో ముగ్గురు అదే గ్రామానికి చెందిన బోనగిరి మురళి, బోనగిరి శివప్రసాద్, బోనగిరి సోమరాజు అనే ముగ్గురు వ్యక్తులు గ్రామంలో గృహ నిర్మాణ ప్లాట్ గురించి వివాదం జరిగిందని అన్నారు.

త్వరలో ఆయిల్ ఫామ్ ఉత్పత్తి కంపెనీ ఏర్పాటు

ఎంపీపీ తూర్పాటి అంజయ్య



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని గోపాలగిరి గ్రామంలో త్వరలో ఆయిల్ ఫామ్ ఉత్పత్తుల కంపెనీని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఆయిల్ ఫామ్ ఉత్పత్తుల కార్యాలయంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ ఎండీ సురేందర్, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డిలకు పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయిల్ ఫామ్ ఉత్పత్తుల కంపెనీ ఏర్పాటు చేయాలని, మొక్కల పెంపకాన్ని, ఆయిల్ పామ్ సాగును పెంచాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అంజయ్య మాట్లాడుతూ సీఎం కెసిఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ఎంతో ప్రోత్సహిస్తుందని, రైతులకు సబ్సిడీ తో మొక్కలు, డ్రిప్ వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. మానుకోట, తొర్రురు, మరిపెడ ప్రాంతాలకు చెందిన కనీసం రెండు, మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు.

భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు




నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం గుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకుంటున్నారు. దైవ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగాయి. స్టేషన్ ఘనపూర్ ఏసిపి దురిశెట్టి రఘుచందర్,ఎస్సై బొల్లం వినయ్‌కుమార్, ఘన్‌పూర్ ఎంపిటిసి గన్ను నర్సింహులు దంపతులు స్వామి వారిని దర్శించుకోగా, ఆలయ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాధారణ భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు తరలి వచ్చారు. ఈఓలక్ష్మీ ప్రసన్న, ధర్మకర్తల మండలి సభ్యులు పోషయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మండలంలోని జీడికల్ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయం,నవాబు పేట గ్రామంలోశ్రీ కోదండ రామస్వామి దేవస్థానం సోమవారం ఘనంగా ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలోఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు.భక్తుల తో ఆలయాలు సందండి నెలకొంది. ఈవో లక్ష్మీ ప్రసన్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ జూనియర్ అసిస్టెంట్ కుర్రాముల మోహన్, పురోహితుడు లక్ష్మీనరసింహాచార్యులు, వర్కింగ్ చైర్మన్ తీగల శ్రీనివాస్, సుజాత, పద్మ, కోతి రాజు, రాములు, సర్పంచ్ జయ రాజేశ్వర్, టిఆర్‌ఎస్ నాయకులు బెల్లంపల్లి నాగేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూడిది రాజు, ఉప్పలయ తండ కృష్ణ, ఎల్లగౌడ్ పాల్గొన్నారు

ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి శోభ

నర్సింహులపేట : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి,శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు.ఉత్తర ద్వారా దర్శనం వద్ద ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేశారు. స్వామి వారిని ఉత్తర ద్వారం వద్ద భక్తులు దర్శనం చేసుకున్నారు.శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిర్వాహకులు నాయని గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు.స్వామివారిని ప్రత్యేకంగా పల్లకి సేవలో పూలతో అలంకరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కుమారచార్యులు, శివ కృష్ణ, వంశీ కృష్ణ, శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి సేవా సమితి సభ్యులు బండి రమేష్, శేషు కుమార్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జూనియర్ ఆసీస్ మార్గ శేఖర్, గౌని యాదగిరి, ఎల్లవుల మల్లయ్య, భక్తులు తదితరులు ఉన్నారు.

భగవంతుని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

తొర్రూర్ రూరల్ : ముక్కోటి ఏకాదశి మహోత్సవం సందర్భంగా సోమవారం తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవాలయంలో తెల్లవారు జామునుంచే భక్తులు పోటెత్తారు.దీంతో దేవాలయం భక్తజన సంద్రంగా మారింది. స్థానిక సర్పంచ్ కడెం యాకయ్య పూజ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు నిండూ నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో పదికాలాలపాటు ఆనందంగా జీవించాలని కోరుకుంటూ స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలిపారు.అనంతరం భక్తులకు ఆలయ అర్చకుడు నాగమయ్య తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జూలూరి జగన్, మాచర్ల అరవింద్ గౌడ్, గద్దల శ్రీకాంత్ మరియు రైతు సమన్వయ సమితి సభ్యుడు తమ్మెర వీరభద్రరావు, గ్రామ పెద్దలు తీగల సంజీవ రెడ్డి, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జఫర్‌గడ్

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 13వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా పిలుపు నిచ్చారు. మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ఆదివారం రాత్రి క్యాండిల్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఎండి షబానా మాట్లాడుతూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 13వ జాతీయ మహాసభలు జనవరి 6,7,8,9 తేదీలలో కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో జరగనున్నాయి. ఈ మహాసభలలో మహిళా సమస్యలను మహిళలపై జరుగు హింస సామూహిక అత్యాచారాలు హత్యలు ఉపాధి అవకాశాలు, గ్యాసు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో నిత్యాసర సరుకుల ధరలు పెరగడంతో పని దొరకక ఇబ్బందులు పడుతున్నారని. మోడీ పాలనలో మహిళలకు రక్షణ కరువైంది. రోజు రోజుకు మహిళలపై హింస పెరుగుతుందన్నారు. వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. మహిళాభివద్ధి మా ధ్యేయం అని మాటల్లో గొప్పలు చెబుతున్నారు కానీ చేతల్లో మాత్రం చేయట్లేదు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లును మాత్రం మెజార్టీ ప్రభుత్వం ఉన్న పార్లమెంటులో బిల్లును ప్రవేశ పెట్టట్లేదు అన్నారు. మహాసభలలో మహిళా సమస్యల్ని చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించు కొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల ఎల్లమ్మ, గుండె బోయిన రోజా, చెన్నూరు రాజమ్మ, రాపర్తి రజిత, రాపర్తి లక్ష్మి వి.పద్మ, డి.సంధ్య, కొంత రేణుక, మహిళలు పాల్గొన్నారు.

ఐద్వా జాతీయ మహాసభల జెండా ఆవిష్కరణ

గార్ల : కేరళ రాష్ట్రంలో ఈ నెల 6-9 వరకు జరగనున్న ఐద్వా జాతీయ 13వ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవితా పిలుపు నిచ్చారు. కేరళలో జరగనున్న ఐద్వా జాతీయ మహాసభల జయప్రదం చేయాలని స్థానిక మంగపతిరావు భవనంలో సోమవారం ఐద్వా అధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య వచ్చి డెబ్బై అయిదు సంవత్సరాల దాటినప్పటికి మహిళల హక్కుల పరిరక్షించడం లేదని, మహిళల పై ఇంకా దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల హక్కుల పరిరక్షణకు నిర్వహించనున్న పోరాటాల రూపకల్పనకు ఈ జాతీయ మహసభలు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి, అలవాల సత్యవతి, సిహెచ్. మౌనిక, టి.రమా, కె.సుజాత, కమల, నాగమణి, ఉమా, పద్మ, రమాదేవి, మీనా తదితరులు పాల్గొన్నారు.





క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన ఎస్సై రియాజ్ పాషా

నవతెలంగాణ-పెద్దవంగర

నేటి నుండి చిట్యాలలో ప్రారంభం కానున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడా పోస్టర్లు, కరపత్రాలను స్థానిక ఎస్సై ఎస్కే రియాజ్ పాషా నిర్వాహకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వాహకులు ఎండీ రహీం, దేశెట్టి వెంకటేష్, నారబోయిన రాంచరణ్ మాట్లాడుతూ మొదటి బహుమతి రూ. 20,016 వేలు, రెండవ బహుమతి రూ. 15,016 వేల నగదుతో పాటుగా, షీల్డ్ అందజేస్తామన్నారు. ఆసక్తిగల జట్లు ఎంట్రీ ఫీజు రూ.1000 చెల్లించి నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గుంటుక హరీష్, పాలవెల్లి సోమేశ్వర్, పాలవెల్లి నరేష్, పిట్టల తరుణ్, ఎండీ ఉమర్, పోతునూరు సతీష్, అనపురం రాకేష్ పాల్గొన్నారు.

కుందారం సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శిగా భాస్కర్

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని కుందారం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సోమవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి చింత ఎల్లయ్య అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక కార్యకర్త సైనికుల పని చేయాలన్నారు. కుందారం గ్రామ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా పాలమాకుల భాస్కర్‌ను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గోసాంగి శంకరయ్య, చెన్నూరు ఉప్పలయ్య, వెలుపుల యాదయ్య, పాలమాకుల బిక్షపతి, అంతగల విజయ, అంతగల లక్ష్మి, చాడ ఐలమ్మ అంతగల భాస్కర్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో మోడల్ పూర్వ విద్యార్థి సుధీర్‌కి ప్రిన్సిపాల్ పుష్పకుమారి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. మండల కేంద్రంలో మోడల్ స్కూల్‌లో బర్ల సుధీర్ ఆరోవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుకోని ఎంబీబీఎస్‌లో ప్రభుత్వం కోటాలో ఫ్రీ సీటు సాధించిన విద్యార్థికి జ్ఞాపికతో సన్మానం చేసి ప్రోత్సాహంగా ఐదు వేల రూపాయలు డిఈ కె.రాము, డిఆర్డీడిఓరాంరెడ్డి చేతుల మీద అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సుధీర్‌ను ఆదర్శంగా తీసుకొని లక్ష్యం సాధినకు పాటుపడాలని కోరారు. ఈకార్యక్రమంలో నోడల్ అధికారి విష్ణుమూర్తి, విద్యాకమిటి చైర్మన్ ఉమారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెరుగుతున్న కుష్ఠు వ్యాధి కేసులు

డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి సరైన వైద్యం చేయిస్తే కుష్టు వ్యాధిని ప్రబలకుండా అరికట్టవచ్చని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి అన్నారు. కుష్టు వ్యాది నివారణ కొరకు జాతీయ ఆరోగ్య మిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కలిసి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సోమవారం కుష్టు వ్యాధి గ్రస్థులకు అవగాహన కల్పించ డానికి లెప్రసీ కేసు డిటెక్షను క్యాంపెన్ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. డిసెంబర్ 6 నుంచి 22 వ తేదీ వరకు సర్వే నిర్వహించామని కరోనా అనంతరం తొర్రూరు డివిజన్ పరిధిలో ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వైద్య సిబ్బంది 269 టీములుగా ఏర్పడి ఇంటింటికీ తిరిగి 260351 మందికి పరీక్షలు జరిపి 692 మంది అనుమానితులను గుర్తించామన్నారు. వారిలో 34 మందికి వ్యాధి ఉన్నట్లు నిర్ధారించి బహుళ ఔషధ చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే తొర్రూరు డివిజన్‌లో 36 మందికి వ్యాధి గ్రస్తులు చికిత్స పొందుతున్నారని, వీరితో పాటు కొత్త వారిని కలిపితే తొర్రూరు డివిజన్ పరిధిలో నేటితో 70 మంది వ్యాదిగ్రస్తులు ఉన్నట్లు తొర్రూరు డివిజన్ వనాకర్ రెడ్డి తెలిపారు. మైకో బాక్టీరియ లెప్రీ అనే ఒక సూక్ష్మ క్రిమి వల్ల కుష్టు వ్యాధి వస్తుందని, చర్మం పైన ఒకటి నుంచి ఐదు మచ్చలు (అంటు రకంకానివి)ఉంటే దానిని బాసిలారీ రకం కుష్టుగా గుర్తించి ఆరునెలలు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాధి నివారణకు అందించే చికిత్సను బహుళ ఔషధ చికిత్స మల్టీడ్రగ్ తెరపిగా పిలుస్తారని, వ్యాధి నివారణకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ డాక్టర్ విజయ్‌కుమార్, కృష్ణ, జయమని, అనంత లక్ష్మి, సూపర్‌వైజర్‌లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



సబ్‌జైలు సూపరింటెండెంట్‌గా మల్లెల శ్రీనివాసరావు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ సబ్ జైలు సూపరింటెండెంట్‌గా మల్లెల శ్రీనివాసరావు భాధ్యతలు చేపట్టారు. సోమవారం ఇల్లందు సబ్ జైలు అధికారిగా విధులు నిర్వహించి పదోన్నతిపై మహబూబాబాద్ జైలుకు బదిలీ అయిన శ్రీనివాసరావుకు జైలు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. జైలు సూపరింటెండెంట్ నర్మెట చంద్రశేఖర్ పూలబోకేతో స్వాగతం పలికారు. ఖమ్మం జిల్లాకు చెందిన మల్లెల శ్రీనివాసరావు 2009 నుండి 2022 వరకు నర్సారావుపేట, రాజమండ్రి, భోనగిరి, జైళ్లతో పాటు వరంగల్ కేంద్ర కారాగారంలో విధులు నిర్వహించారు. 2022 నుండి ఇప్పటివరకు ఇల్లందు సబ్ జైలులో పనిచేసి మహబూబాబాద్ సబ్ జైలుకు రావడం జరిగింది. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం జైల్లో సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జైలు అధికారులు పట్టేం భిక్షపతి, మద్దెర్ల రవీందర్, సిటిజన్ ఫోరమ్ సభ్యులు శంతన్ రామరాజు, బొల్లు నారాయణ, ఇష్తికార్ అహ్మద్, సదా నిరంజన్ పాల్గొన్నారు

టీఎస్ యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్


టిఎస్ యుటిఎఫ్ 2023 డైరీ, క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ శశాంక ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. టీఎస్ యుటిఎఫ్ డైరీ ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ , ప్రధాన కార్యదర్శి యాకూబ్ జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న, కార్యదర్శులు హుస్సేన్, మంజుల, మంజుల, హరి, సురేష్ మండలాల బాధ్యులు సంజీవ, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, ప్రసాద్, నాగేశ్వర్ రావు, వెంకట్, కృష్ణమూర్తి బాబు, ఇమామ్, భరత్ కుమార్, రాజు, తిరుపతి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

ట్రాఫిక్ నిబంధన పాటిస్తూ ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని కానిస్టేబుల్ జన్ను రవీందర్ పేర్కొన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సర్పంచ్ మంద మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవేర్నెస్ ప్రోగ్రాంలో రవీందర్ మాట్లాడుతూ సైబర్ నేరగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదు, ప్రమాదాలకు గురికాకూడదు అన్నారు. తెలంగాణ పోలీసులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారనితెలిపారు. శాంతి భద్రతకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.









నాపాక లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ స్పీకర్ సిరికొండ

నవతెలంగాణ-చిట్యాల

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని సోమవారం మండలంలోని నాపాక లక్ష్మీనరసింహస్వామిని మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ మాట్లాడుతూ నాపాక దేవాలయానికి ప్రత్యేకత ఉందన్నారు. నాలుగు ద్వారాలతో ఒకే శిలపై నాలుగు విగ్రహాలు చెక్కి ఉన్నాయన్నారు. దేవాలయాన్ని వెలుగులోకి తీసుకొని రావడంలో ఈ ప్రాంతం ప్రజల కృషి ఎంతో ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామ్ రెడ్డి, సర్పంచ్ తొట్ల లక్ష్మీ ఐలయ్య, నాయకులు చింతల రమేష్ హరికృష్ణ కిరణ్ శ్రీకాంత్ కిరణ్ కత్తి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

నవతెలంగాణ- ములుగు

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బరిగలపల్లి లో ప్రధానోపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న, సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్ సొంత నిధులు రూ.5000తో టై, బెల్ట్, 2023 సంవత్సరం సంబంధించిన ఫోటో క్యాలెండర్‌లను స్థానిక సర్పంచ్ గరిగ లత నర్సింగరావు, పాఠశాల వైస్ చైర్ పర్సన్ ఉడుత సరిత హరికిషన్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల కు దీటుగా బోధన చేస్తూ, సహ పాఠ్య అంశాల(ఆటలు, పాటలు, నాట్యం, యోగా క్విజ్)ను నేర్పిస్తూ కూడా ఆర్థికంగా ఖర్చు పెట్టి విద్యార్థులకు చేయూతనివ్వడం వారి ఉదారత కు నిదర్శనం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, చిన్నారి పిల్లల సమగ్ర వికాసమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ములుగు లయన్స్‌క్లబ్ అన్నదానం

నవతెలంగాణ - ములుగు

ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 330 ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాం జన్మదిన సందర్భంగా బండారుపల్లి లోని ఇటుక బట్టి కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు, ఇటుక బట్టి క్వారీ కార్మికులు వారి పిల్లల మధ్య కన్నా పరుశురాం జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కార్మికులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలకు అన్నదానం చేయడం, అవసరార్థులను ఆదుకోవడం లయన్స్ క్లబ్ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చుంచు రమేష్, కోశాధికారి మెరుగు రమేష్ క్లబ్ పూర్వ అధ్యక్షులు కార్యదర్శులు సాని కొమ్ము రవీందర్ రెడ్డి, కొండి సాంబశివ లయన్ మాట్ల బద్రి, లయన్స్ క్లబ్ సభ్యులు ఇటుక బట్టి క్వారీ కార్మికులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తిక్

నవతెలంగాణ- ములుగు

రైతు స్వరాజ్య వేదిక నాయకులు కొండల్ రెడ్డి రవి, కిరణ్ కుమార్ వారి నేతృత్వంలో రైతులు, కౌలు రైతుల సమస్యలపై పోరాటం చేస్తామని పిలుపునిచ్చిన సందర్భంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి రైతు స్వరాజ్య వేదిక నాయకులను తరిమి కొడతామని మాట్లాడటం సిగ్గుచేటని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తిక్ అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఒకపక్క రైతులకు న్యాయం చేసే పార్టీ బీఆర్ఎస్ అని చెప్పుకుంటూ మరోవైపు పల్లా రాజేశ్వర్ రెడ్డి అహంకార మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విషయంపై స్పందించి పల్ల రాజేశ్వర్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుండి భర్త రఫ్ చేయాలని అన్నారు. రైతులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.



కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా రాష్ట్రంలోని సర్పంచులకు జరిగే అన్యాయాన్ని నిలదీస్తూ హైదరాబాదులో జరిగే ధర్నాకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి అన్నారు. పోలీసులు సోమవారం తెల్లవారు జామున నాలుగు గంటలకే కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం బాధాకరమని మండిపడ్డారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బత్తిని రాజు మాట్లాడుతూ ఏడేళ్లుగా సర్పంచులకు నిధులు రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న చేసుకున్నారని అన్నారు. పంచాయతీలకు రావాల్సిన 7 వేల కోట్ల నిధులను ఇతర పథకాలకు మళ్ళించా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్ ఆవరణలో నిరసన చేపట్టారు. ప్రభుత్వం అక్రమంగా మళ్ళించుకున్న నిధులను విడుదల చేయాలన్నారు. రాజ్యాంగం కల్పించిన సర్పంచ్ హక్కులను బీఆర్ఎస్ ప్రభుత్వం హరించి వేస్తోందన్నారు. పంచాయతీలకు విద్యుత్ బిల్లులు కట్టుకునేందుకు పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. 989 కోట్లు పంచాయితీలకు ఇచ్చిన గ్రాంట్ ను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి పీరిల వెంకన్న, తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట : సర్పంచుల నిధుల మళ్లింపుపై నిరసనగా ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులని అక్రమ అరెస్టులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ అన్నారు. సోమవారం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల విధి, విధానాలు, నిధుల మళ్లింపుపై హైదరాబాద్ నందు ఇందిరా పార్కు వద్ద ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల నాయకులను పస్రా ఎస్ఐ కరుణాకర్ రావు అక్రమంగా అరెస్టు చేసి బైండోవర్ చేశారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాలడుగు వెంకటకష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, బద్దం లింగారెడ్డి, జంపాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మల్హర్‌రావు : సర్పంచులు ఎదుర్కొంటున్న ఆర్థికపరమైన సమస్యలు, వారికి జరుగుతున్న అన్యాయంపై చలో ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రయత్నం చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం హీనమైన చర్య ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . కేంద్ర ప్రభుత్వ నిధులను గంటలోపే రూ.365 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలో ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు. సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, బొమ్మ రమేష్ రెడ్డి, సంగ్గెం రమేష్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, యూత్ నాయకుడు బొబ్బిలి రాజు గౌడ్ పాల్గొన్నారు.

గణపురం : చలో ఇందిరా పార్కు వద్ద ధర్నా కార్య క్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. గ్రామాల్లో సర్పంచులకు నిధులు రాక అప్పుల పాలు అయి ఎంతో మంది సర్పంచులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారన్నారు. సర్పంచులకి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అని పెండింగ్ లో ఉన్న బిల్లుల్ని వెంటనే మంజూరు చేయాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువనసుందర్, గణపురం గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అప్పాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య, మామిండ్ల మల్లేష్ యాదవ్, మోటం రాజేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడపాక పున్నం, సీనియర్ నాయకులు మామిండ్ల మల్లికార్జున్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జోడు ప్రదీప్, గంధం ఒదకర్, తదితరులు ఉన్నారు.

కాటారం : కాటారంలో సోమవారం మండల కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపుమేరకు హైదరాబాదులో సర్పంచుల నిధుల సమస్యలపై రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ పంతకాని సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఎంపిటిసి జాడి మహేశ్వరి రమేష్ మాట్లాడారు. గ్రామాలలో సర్పంచులకు నిధులు పెండింగ్ బిల్లులు రాక అప్పుల పాలై ఎంతోమంది సర్పంచులు ఉప సర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు.















ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని అన్నారు. కాటారం మండలంలోని చిదినేపల్లి చెందిన అధికార పార్టీ ఉపసర్పంచ్ పెండింగ్ బిల్లులు రాక అప్పులు తీర్చలేక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. ఉప సర్పంచ్ ఆత్మహత్యకు కారణం తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. సర్పంచులు ఉప సర్పంచ్లు సహనంతో ఉండాలని ఆత్మహత్యలు సమస్యలు పరిష్కారం కాదు అని ప్రభుత్వం పై తిరుగుబాటు చేయాలని కోరారు. అరెస్టు అయిన వారిలో ఎంపీపీ పొందకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి రమేష్, సర్పంచ్ అంగజాల అశోక్, బాపు, రాజమౌళి తదితరులు ఉన్నారు.

మహదేవపూర్ : ఛలో ఇందిరా పార్కు వద్ద ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. మహదేవపూర్ మండల కేంద్రం లో టిపిసిసి పిలుపుమేరకు ధర్నా కార్య క్రమానికి బయలుదేరిన మహదేవపూర్ కాంగ్రెస్ నాయకులను ఎస్ఐ రాజకుమార్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, కుదురుపల్లి సర్పంచ్ కోట సమ్మయ్య, సీనియర్ నాయకులు వరప్రసాద్, దేవేందర్, లింగాల సమ్మయ, మోతే సాంబయ్య, శివరజు యూత్ నాయకులు సోహెల్ ఉన్నారు.

మంగపేట : సర్పంచ్ లకు కేంద్రం నుండి వచ్చిన 13వ, 14వ, ఫైనాన్స్ నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం దారి మళ్లించి ప్రభుత్వం చేసిన అప్పులకు వేలాది కోట్లను దుర్వినియోగం చేయడాన్ని నిరసిస్తూ ప్రగతిభవన్ ముట్టడికి తరలిన మండల కాంగ్రెస్ నాయకులను ప్రభుత్వం అరెస్టు చేసినంత మాత్రాన తమ పోరు ఆగదని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తూడి భగవాన్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ లు అన్నారు. హైద్రాబాద్ తరలుతున్న మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి వ్యక్తి గతపూచీకత్తుపై వదిలేశారు. కుర్సం రమేష్, ముకుందం, ఓడెల సుధీర్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కోడెల నరేష్, బూర్గుల సతీష్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : చలో ఇందిరా పార్కు ధర్నా కార్య క్రమానికి సోమవారం బయలుదేరిన కాళేశ్వరం కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఎస్సై లక్ష్మణ రావు అరెస్టు చేసి పోలిస్‌స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు మాట్లడారు. గ్రామాల్లాలో సర్పంచులకు నిధులు రాక అప్పుల పాలై ఎంతో మంది సర్పంచులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని అన్నారు. సర్పంచులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. మంథని నియోజకవర్గనికి చెందిన అధికార పార్టీ ఉప సర్పంచ్ పెండింగ్ బిల్లులు రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. అరెస్ట్ అయిన వారిలో గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్ ,ఉపాధ్యక్షులు ఎస్.కె తజాద్దీన్ బాబా,యూత్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్ ,ఫారిద్ తదితరులు ఉన్నారు.

మహాముత్తారం : చలో ఇందిరా పార్కు ధర్నా కార్య క్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టు లు చేయడం సిగ్గుచేటని మండల అధ్యక్షురాలు పక్కల సడవలి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ నిధుల విషయ ంలో ఆడుతున్న ఎత్తుగడలకు వ్యతిరేకంగా ధర్నా కార్య క్రమానికి బయలుదేరిన మహాముత్తారం కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలిస్ స్టేషనుకు తరలించడం సరికాదన్నారు. మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాపు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, గుండాల మహేందర్, పంగ బుచ్చయ్య, గంధం లచ్చయ్య పుట్టల దేవేందర్, వెంకటేష్, యువజన తదితరులు పాల్గొన్నారు.

ములుగు : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తలపెట్టిన రాష్ట్రంలోని సర్పంచ్‌ల సమస్యలపై ధర్నాచౌక్ వద్ద ఇవాళ కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం ములుగు కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీస్ లు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనోత్ రవి చందర్ మాట్లాడారు. 7 నెలలుగా పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్‌సింగ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి,సర్పంచ్ రత్నం భద్రయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చాక్రపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని సర్పంచ్‌ల సమస్యలపై ధర్నాచౌక్ వద్ద సోమవారం కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పాటు ములుగు నియోజక వర్గ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ప్రకటనలో అన్నారు. సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందిని, స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ధులు విడుదల చేసి పంచాయతీలను ఆదుకోవాలన్నారు. సర్పంచులు అప్పుల పాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారనీ అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్‌లకు ఈఎమ్‌ఐలు కట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గత 7 నెలలుగా పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు.

నాయకపోడు సేవా సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

నాయకపోడ్ సేవా సంఘం నూతన మండల కమిటీని శనివారం మండలంలోని కొయ్యూర్ నాగులమ్మ ఆలయ ఆవరణలో ఆసంఘం జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గౌరవ అధ్యక్షునిగా గుంటి రామచంద్రం, మండల అధ్యక్షునిగా గొట్టం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా కొయ్య ముంజం శంకర్, ప్రధాన కార్యదర్శిగా గుంటి శ్రీను, సహాయ కార్యదర్శిగా కోట శ్యామ్, కోశాధికారిగా గాదె రమేష్, ప్రచారకార్యదర్శిగా అరవెండి మహేందర్, సలహాదారులుగా ఊరవెద్ది వంశీ, వర్కింగ్ ప్రసిడెంట్గా తోట సతీష్, కార్యవర్గ సభ్యులుగా జంగా బాపు, కుర్రి రవి, కోలకాని సమ్మయ్య, కోట పవన్లు ఎన్నికైనట్లు భూమయ్య తెలిపారు. అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్ ఉన్నారు.



టీఎస్ ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

విద్యారంగంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సేవ చేయడంలో టీఎస్ ఎస్టీయూ ముందు వరుసలో ఉండడం అభినందనీయమని ఏటూరునాగారం సీఐ మండల రాజు అన్నారు. ఎస్టీయు 76వ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా సంఘం డైరీ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు ఈ సంద ర్భంగా సీఐ హాజరై మాట్లాడారు. ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివద్ధికి కషి చేయాలన్నారు. ఇందుకు తనవంతు సహకారమందిస్తా నని అన్నారు. గ్రామీణ, అటవీ ప్రాంత ఉపాధ్యాయులు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంచర్ల టవి వీరభద్రం, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బానోత్ విజయ్, జిల్లా నాయకులు ఉపాధ్యాయులు ఎస్బి నాయుడు, మంద రవీందర్, బి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

జీపీ వివరాల సమాచారమివ్వాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ నిధులతోపాట చేసిన పనులు, కార్యక్రమాల వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా మండల పరిషత్ అధికారిని కోరినట్టు మాదరి శేఖర్ తెలిపారు. గత 2018 నుండి 2జనవరి 2023 వరకు గ్రామపంచాయతీకి వచ్చిన మొత్తం నిధుల వివరాలు, వాటి ఖర్చు వివరాలు తీర్మానాలతో పాటు ఇవ్వాలని కోరారు. హరితహారం లో భాగంగా ఎన్ని మొక్కలు నాటారు ? బతికినవి ఎన్ని, పాల్గొన్న ఉపాధి కూలీలు, వారి జాబ్ కార్డుతో పాటు వారికి అందించిన కూలీ డబ్బుల వివరాలు తెలపాలన్నారు. ఇప్పటివరకు గ్రామపంచాయతీలో ఎంతమంది సిబ్బందిని నియమించారు ?తదితర వివరాలు అందజేయాలని కోరారు. ఇంటి పన్నుల వివరాలు కూడా ఇవ్వాలన్నారు. నూతన గృహాలకు పర్మిషన్, వీధిలైట్లు, పారిశుధ్య పనుల నిర్వహణ ఖర్చు, తదితరవి కూడా తెలియజేయాలన్నారు. అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో ఇప్పటివరకు ఆసరా పింఛన్లు ఎన్ని మంజూరు అయ్యాయో తెలియజేయాలన్నారు.